జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్యాటీకవర్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 216 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పెట్టుబడుల సాధన ఫలితాలు
# క్షేత్రస్థాయిలో కనిపించాలి



- రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించిన సీఎం..
- "సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి
- కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు

ప్రజాజ్యోతి అమరావతి

రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలుపెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చించిన సీఎం.. వాటికి ఆమోదం తెలిపారు. "సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టుబడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి.



## సీఎం పర్యటన
# విజయవంతం చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పార్థసారథి
- బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో 47 వేల 450 కోట్ల రూపాయలు
- సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నది
- ప్రస్తుత బడ్జెట్లో బీసీల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించింది



## ఉపప్రధానిగా
# నితీశ్ కుమార్

- ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే
- సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య
- ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య

## పబ్లిసిటీ కాదు బాబూ..
# మేలు ముఖ్యం

- "ఆక్వా రైతుల పెట్టుబడిలో రొయ్యలకు వేసే మేత ప్రధానమైనది
- గతంలో ఈ ఫీడ్‌పై 15 శాతం సుంకం విధించినప్పుడు కంపెనీలన్నీ కిలోకు రూ.6.50లు చొప్పున పెంచారు
- ఫీడ్ తయారు చేసే ముడిసరుకులపై ఇప్పుడు సుంకం 15 శాతం నుంచి 5 శాతంకి తగ్గింది
- "అమెరికాకు ఎగుమతయ్యే రొయ్యలన్నీకూడా 50 కౌంట్ లోపువే.



ప్రజాజ్యోతి తాడేపల్లి

ఆక్వా రైతుల సమస్యల పట్ల సీఎం చంద్రబాబు నిర్లక్ష్యంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి మండిపడ్డారు. "చంద్రబాబూ.. ఆక్వా రైతుల కష్టాలపై మా పార్టీ నాయకుల ఆందోళన, నా ట్వీట్ తర్వాత ఎట్టకేలకు మీరు ఒక సమావేశం పెట్టినందుకు ధన్యవాదాలు. కాని, మీరు పెట్టిన సమావేశం ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా కనిపించడం లేదని ఆయా జిల్లాలకు చెందిన నాయకులు నా దృష్టికి తీసుకు వచ్చారు. మీ సమావేశాలు, మీరు చేస్తున్న ప్రకటనలు ప్రచారం కోసం కాకుండా ఆక్వా రైతులకు నిజంగా మేలు చేసేలా ఉండాలి" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. - మిగతా 3లో



## 11న వారణాసికి
# ప్రధాని మోదీ

- రూ. 3.880 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన
- వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి
- శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

## ఏఐ రాకతో సాంకేతిక
# యుద్ధం జరుగుతోంది



- తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగం
- ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయి
- "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది.

## పేదలను ఇబ్బంది పెట్టకుండా
# మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

- మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలి
- మున్సిపల్ కమిషనర్లు ఫీల్డ్ విజిట్ తప్పనిసరిగా చేయాలి
- అన్న క్యాంటీన్ల నిర్వహణ సజావుగా ఉండేలా సమీక్షించాలి
- మున్సిపాలిటీల రాబడిని రూ. 500 కోట్లకు పెంచినందుకు సిబ్బందికి ధన్యవాదాలు
- పొంగూరు నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి



ప్రజాజ్యోతి విజయవాడ

మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణలో ప్రజల అవసరాలు తీర్చడంలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ లో గురువారం మున్సిపల్ కమిషనర్ల రాష్ట్ర స్థాయి వర్క్ షాపును నిర్వహించారు. ఆ వర్క్ షాపుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చే విధంగా మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించి వారికి కావలసిన నిధులను వారే ఖర్చుపెట్టే విధంగా అన్ని మున్సిపాలిటీల్లో ట్యాక్స్ రాబడి పెంచేలా పనిచేయాలన్నారు. మున్సిపల్ శాఖపై ప్రజల్లో సంతృప్తి శాతం పెరిగేలా మున్సిపల్ కమిషనర్లు పనితీరు ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు శాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ లతో పాటు త్రాగు నీరు, స్ట్రీట్ లైట్ లు, రోడ్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. పేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు పెరిగేలా కృషి చేయాలన్నారు. గతేడాది కంటే ఈసంవత్సరం - మిగతా 3లో

# బంగ్లాదేశ్‌కు భారత్ షాక్



**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలు పాటిస్తోంది. దీంతో భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ కు షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చింది. ఇకపై భారత భూభాగం మీదుగా బంగ్లాదేశ్ ఇతర దేశాలకు చేసే ఎగుమతులకు అనుమతిని రద్దు చేసింది. ఒక దేశం పక్క దేశం భూభాగం మీదుగా ఇతర దేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియను ట్రాన్స్‌షి ిప్‌మెంట్ అని అంటారు. భారత ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ముఖ్యమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసినట్టు ప్రకటించింది. 2020లో బంగ్లాదేశ్‌కు ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం అందించింది. దీని ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతి సరుకులను భారతదేశంలోని భూభాగం మీదుగా ఉన్న ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్లను ఉపయోగించి భారత ఓడరేవులు, విమానాశ్రయాలకు పంపించి, అక్కడి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలా కుదరదని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం ద్వారా బంగ్లాదేశ్ తన సరుకులను నేపాల్, భూటాన్ వంటి దేశాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలిగేది. అయితే భారత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని నిలిపివేయడానికి అనేక కారణాలను పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పిన ప్రకారం.. బంగ్లాదేశ్ కు ఈ సదుపాయం ఉండడంతో ఆ దేశం ఎగుమతుల కారణంగా భారత దేశంలోని విమానాశ్రయాలు, ఓడరేవులు అధిక రద్దీ సమస్య ఎదురవుతోంది. దీని వల్ల సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడుతున్నది. దీంతో పాటు భారత ఎగుమతుల వ్యయం కూడా పెరుగుతోంది. ఈ రద్దీ భారత ఎగుమతులకు ఆటంకంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. అయితే ఈ నిర్ణయం వెనుక రాజకీయ పూర్వాపరాలు కూడా ఉన్నాయని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ఇటీవల చైనాలో పర్యటించారు. ఆ సందర్భంగా భారత ఈశాన్య ప్రాంతాన్ని ల్యాండ్‌లాక్డ్ ప్రాంతంగా వ్యాఖ్యానిస్తూ, ఆ ప్రాంతంలో చైనా ఆర్థిక ప్రభావాన్ని విస్తరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, అందుకే ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసిందని విశ్లేషకులు అంటున్నారు. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా అక్కడి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ దీనివల్ల గణనీయంగా నష్టపోవచ్చని అంచనా. ఈ సదుపాయం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ ఎగుమతిదారులు రవాణా ఆలస్యాలు, అధిక ఖర్చులు, వ్యాపారంలో అనిశ్చితి వంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ చేస్తున్న వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే అమెరికా విధించిన అధిక సుంకాల వల్ల ఇబ్బందుల్లో ఉన్న బంగ్లాదేశ్‌కు ఇది మరో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఈశాన్య భారత భద్రతను పరిరక్షించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతను చాటుతుందని అన్నారు. బంగ్లాదేశ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు నిర్ణయాన్ని భారత దుస్తుల పరిశ్రమ కూడా స్వాగతించింది. అయితే ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం రద్దు కావడం వల్ల భారత్ ? బంగ్లాదేశ్ వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. ఇది రెండు దేశాల మధ్య ఉనికిలో ఉన్న దౌత్య సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుంది. ఇకపై బంగ్లాదేశ్ తమ ఎగుమతుల కోసం కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడినంది.

# ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది



**చెన్నై:** రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది" అని ప్రసంగించారు.

**భారత్‌కు తహవ్వుర్ రాణా.. సిద్ధంగా బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, కమాండోలు**

"ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలుచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం, సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది" అని నొక్కి చెప్పారు. "మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలి" అని అన్నారు.

# అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు

**వాషంగ్టన్ :** గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ. 86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన , తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ. 86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై



1,000 నుంచి 5 వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది. ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈ జరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలు మానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి. ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూ చర్చనీయాంశంగా మారాయి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అక్రమ వలసలపై చూపిస్తున్న ఈ దూకుడు విధానం దేశ భద్రత, చట్టపాలనను కాపాడేందుకని అధికారులు పేర్కొంటున్నప్పటికీ, దీని వెనుక రాజకీయ, సామాజిక ఉద్దేశాలు ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు వంటి చర్యలు వలసదారులను భయపెట్టి స్వచ్ఛంద బహిష్కరణకు ఒత్తిడి చేసే వ్యూహంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విధానాలు దీర్ఘకాలంలో ఆర్థిక, మానవీయ సవాళ్లను తెచ్చిపెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారుల సమస్యను పరిష్కరించాలంటే కేవలం జరిమానాలు, బహిష్కరణల కంటే సమగ్రమైన, మానవీయ విధానం అవసరమని సమాజంలో ఒక వాదన బలంగా వినిపిస్తోంది.

## సందీప్ 26/11 బాధితుడు కాదు.. కర్తవ్యాన్ని నెరవేర్చాడు'



**ముంబై:** మహానగరం ముంబైలో 2008 నవంబర్ 26 నుంచి 29 వరకు జరిగిన 26/11 ఉగ్రదాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల్లో లష్కర్-ఏ-తోయిబా ఉగ్రవాదులు తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్‌తోపాటు పలు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడుల్లో తహవ్వుర్ హుస్సేన్ రాణా కీలక పాత్ర పోషించాడనే ఆరోపణలు ఉన్నాయి. 2025 ఏప్రిల్ 10న రాణాను భారత్‌కు అమెరికా అప్పగించింది.
ఈ దాడుల సమయంలో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్జీ) కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తాజ్ హొటల్‌లో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందారు. అతని ధైర్యం, తెగువ, త్యాగం దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. ఉగ్రవాది తహవ్వుర్ హుస్సేన్ రాణా భారత్‌కు రానున్నాడనే సంగతి తెలుసుకున్న మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రి కె. ఉన్నికృష్ణన్, ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ 'సందీప్ 26/11 బాధితుడు కాదు, అతను తన కర్తవ్యం నిర్వర్తించాడు' అని అన్నారు. రాణా లాంటి ఉగ్రవాదులు ఈ దాడులకు కారణమని, అలాంటివారు భారత న్యాయవ్యవస్థలో శిక్షను ఎదుర్కోవాలని, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులందరికీ ఇది ఒక ఆశాకిరణం' అని ఆయన పేర్కొన్నారు. తహవ్వుర్ రాణా భారత్‌కు అప్పగించిన కారణంగా 26/11 దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో అతనికి గల సంబంధాలు బయటపడే అవకాశం ఉంది.

## 11న వారణాసికి ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్‌లోని తన నియోజకవర్గమైన వారణాసిని సందర్శించనున్నారు. ఈ సందర్భంలో ఆయన ఒక బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అలాగే రూ. 3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి. వీటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. అలాగే ప్రధానమంత్రి పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్, రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభించనున్నారు. శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇదేవిధంగా వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ (వీడీఏ) చేపట్టిన వివిధ ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. తరువాత రెండున్నర గంటల పాటు అక్కడే ఉంటారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 4,000 మంది పోలీసులను మోహరించారు. మోదీ రాక సందర్భంగా జరిగే బహిరంగ సభలో 50 వేల మందికి పైగా జనం పాల్గొనే అవకాశం ఉంది.

## ఉపప్రధానిగా నితీశ్ కుమార్

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్విని కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్‌ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## తహవూర్ రాణా మా కస్టడీలో లేదు

## ఫెడరల్ ప్రిజన్స్ బ్యూరో



**న్యూఢిల్లీ:** ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకువస్తున్నారు. ఇవాళ అతను ఇండియాకు రానున్నాడు. అతన్ని ఢిల్లీలోని తీహారు జైలులో నిర్బంధించే అవకాశాలు ఉన్నాయి. హై సెక్యూర్టీ వార్డులో అతన్ని పెట్టనున్నారు. తీహారు జైల్లో రాణా కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే కోర్టు ఆదేశాల కోసం ప్రిజన్ అధికారులు వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో పుట్టి, కెనడా పౌరసత్వం ఉన్న తహవూరు రాణా.. 2008 ముంబైలో జరిగిన ఉగ్రదాడి కేసులో నిందితుడు. అమెరికా అతన్ని అప్పగిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక ఛార్టర్డ్ ఫ్లయిట్‌లో తీసుకువస్తున్నారు.
అమెరికా పౌరుడు డేవిడ్ కోల్మన్‌తో కలిసి ఉగ్రదాడికి తహవూరు ప్లాన్ వేసినట్లు తెలిసింది. భారత్‌కు అప్పగించ వద్దు అని రాణా.. అమెరికా సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ పలు మార్లు ఆ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో రాణాను తీసుకువచ్చేందుకు ఓ టీమ్ అమెరికా వెళ్లింది. అమెరికాకు చెందిన ప్రిజన్స్ బ్యూరో కూడా ప్రకటన రిలీజ్ చేసింది. రాణా తమ కస్టడీలో లేనట్లు చెప్పింది. నాట్ ఇన్ బీఓపీ కస్టడీ అని ప్రిజన్స్ బ్యూరో తన వెబ్‌సైట్‌లో పేర్కొన్నది. 2025 ఏప్రిల్ 8వ తేదీ నుంచి తహవూర్ రాణా తమ కస్టడీలో లేన్నట్లు ప్రిజన్స్ బ్యూరో స్పష్టం చేసింది.

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి

**ఏలూరు/ అగిరిపల్లి :** ముఖ్యమంత్రి రాకకోసం అగిరిపల్లి ప్రజలు ఎంతో సంతోషంతో ఎదురు చూస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను స్థానిక మార్కెట్ యార్డ్ లో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి లతో కలిసి పరిశీలించిన అనంతరం మంత్రి పాత్రికేయులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భం గా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఈనెల 11 వ తేదీ ఉదయం 10. 30 ని.లకు అగిరిపల్లి విచ్చేస్తారని, ముందుగా కులవృత్తుల వారిని వారి పనిస్థలంలో కలిసి వారి పరిస్తితుతులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి మేలు చేసే కార్యక్రమాలు తెలియజేస్తారన్నారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుంటారని, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రివర్యుల పర్యటన కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి రైతుల సమస్యలు, రోడ్లు, రిజర్వాయర్ల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడం, లక్ష్మి వ్యాగ్రేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి, తదితర సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి పార్థసారథి చెప్పారు.



### బిసిల సంక్షేమానికి బడ్జెట్లో 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయింపు

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రస్తుత బడ్జెట్లో బిసి ల సంక్షేమానికి 47 వేల 450 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్ కి 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామనని, వడ్డెరలకు క్వారీల కేటాయింపులో 10 శాతం కేటాయింపు, గీత కార్మిక కుటుంబాలకు మద్యం షాపుల కేటాయింపులో 10 శాతం కేటాయించామన్నారు. బిసి భవనాలు నిర్మిస్తున్నామన్నారు. కేవలం సంక్షేమమే కాక అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తున్నామని, పేదలకు మంచి భవిష్యత్తు అందించేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించేలా, యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సమాజంలో 70 నుండి 80 శాతానికి పైగా ఉన్న షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతీ కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు.

### జన్మభూమి స్ఫూర్తితో పీ4 కార్యక్రమం

మన రాష్ట్రానికి చెందిన వారు విదేశాలలో అత్యంత ధనికులుగా ఉన్నత స్థాయిలో ఉన్నవారిని వారి జన్మించిన గ్రామంలో నిరుపేదల కుటుంబాలను దత్తత తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా చేసే కార్యక్రమమే పి 4 కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాలలోని భారతీయ ధనికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. వారు దత్తత తీసుకునే కుటుంబంలోని పిల్లలు ఆర్థిక కారణాలతో విద్యను కొనసాగించలేకపోతే, వారిని విద్యను కొనసాగించేలా సహాయం చేస్తారన్నారు. అంతేకాక వారి కుటుంబంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కూడా సహకరిస్తారన్నారు. అర్హులైన ప్రతీ పేదవాడికి స్వంత ఇల్లు రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవాడికి పక్క గృహాన్ని అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. గత ప్రభుత్వం పేదల గృహ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. 2. 50 లక్షల రూపాయల యూనిట్ కాస్ట్ ను కేవలం 1. 80 లక్షల రూపాయలు మాత్రమే అందించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం బిసిలు, ఎస్సి లకు ఇళ్ల నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు, ఎస్టీ లకు 75 వేల రూపాయలు అందిస్తున్నదని,ఇందూసకోసం 3 వేల 500 కోట్ల రూపాయలు అదనపు భారాన్ని భరిస్తున్నదన్నారు. అంతేకాక బిసి ల రక్షణ చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు అందించే పారితోషికాన్ని 15 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామన్నారు. అదేవిధంగా చేపల వేట విరామ సమయంలో మత్స్యకారులకు 10 వేల రూపాయలు అందిస్తున్నామని మంత్రి పార్థసారథి చెప్పారు.

# పేదలను ఇబ్బంది పెట్టకుండా మున్సిపాలిటీల ఆదాయం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

పన్నుల వసూళ్లు రూ. 500 కోట్లు ఎక్కువగా వసూలు చేసినందుకు మున్సిపల్ సిబ్బందికి మంత్రి అభినందనలు తెలియజేశారు. మున్సిపాలిటీల్లో రోజువారీ కార్యకలాపాలు నిర్వహణకు పన్నుల వసూలు చాలా కీలకం అన్నారు. పన్నుల ఆదాయంతో అనవసరమైన భవనాలు నిర్మించకుండా ఆ నిధులను ప్రజలకు కనీస వసతుల కల్పన కు మున్సిపాలిటీలు ఖర్చు చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. గుంటూరులో కుక్క కరిచి బాలుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. 200 రోజుల లోపు కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేసేలా దృష్టి పెట్టాలన్నారు. మున్సిపాల్టీల్లో ఎస్టాబ్లిష్ మెంట్ మరియు మౌలిక వసతుల కల్పనలో ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో గత 2014-19 సంవత్సరాల్లో పన్నుల వసూళ్లలో మేము కొత్త విధానాన్ని అమలు చేసామన్నారు. దానివల్ల రూ. 1,067 కోట్లు నెల్లూరు మున్సిపాలిటీలో రెవెన్యూ ఖర్చు పోగా రూ.40 కోట్ల రూపాయలు మిగుల ఆదాయం అప్పట్లోనే తీసుకురాగలిగామన్నారు. దీన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ గా ఖర్చుపెట్టే వెసులుబాటు నెల్లూరు మున్సిపాలిటీకి లభించిందన్నారు. 2014-19 సంవత్సరాల్లో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా నేనే పని చేశానని ఆ సమయంలో రూపాయి కూడా మున్సిపాలిటీల్లో పన్నులు పెంచలేదన్నారు.. లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచామన్నారు, దానివల్ల 700 కోట్ల రూపాయల ఆదాయం మున్సిపాలిటీకి లభించిందన్నారు.. నెల్లూరు మున్సిపాలిటీలో అప్పటిలో రూ. 1,500 కోట్ల వరకు ఎస్సీ ఎస్టీ నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు.. నేను ఇప్పటికి కూడా నెల్లూరు మున్సిపల్ పన్నుల ఆదాయం ఎంత పెరిగింది, ఎంత వసూలు చేసారు అనేది కూడా సమీక్షిస్తానన్నారు. 50% స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా, మున్సిపల్ శాఖ ద్వారా 50% యంత్రాల కొనుగోలు చేస్తామన్నారు. రాబోయే కాలంలో మెకనైజేషన్ కి వెళ్లాల్సి ఉంటుందన్నారు. నేను విదేశాల్లో తిరిగినప్పుడు ముఖ్యంగా ఈ మధ్య బెంగళూరు వెళ్ళినప్పుడు కూడా వాళ్లు సాలిడ్, లిక్విడ్ వేస్ట్, రోడ్స్, వాటర్, లైట్స్ ఏ విధంగా ఆపరేట్ చేస్తున్నారో పరిశీలిస్తానన్నారు. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను మన దగ్గర అమలు చేస్తామన్నారు. 85 లక్షల టన్నుల వ్యర్థాలను అక్టోబర్ 2 లోపు తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు.. మున్సిపల్ కమిషనర్లు అందుకు తగ్గట్లు తమ కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలన్నారు.. అమృత్, ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు పనులకు సంబంధించి టెండర్లను త్వరలోనే పిలుస్తామన్నారు.. వేసవి కాలంలో మహిళలు త్రాగు నీటి కోసం ఇబ్బంది పడకుండా తగిన సౌకర్యాన్ని కల్పించాలన్నారు. అన్న క్యాంటీన్లో నిర్వహణపై కూడా రెగ్యులర్ గా పరిశీలించేలా స్పెషల్ ఫోకస్ పెట్టాలని మంత్రి నారాయణ అన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇది డిపార్ట్మెంట్ మీటింగ్ కాదని కార్యాచరణ ప్రకారం మనం సంవత్సరకా లంలో ఏం చేయబోతున్నామో నిర్ధేశించుకుని తెలుసుకోవాల న్నారు. నగరాలలో 1.5 కోట్ల జనాభా ఉందని ఇది రాబోయే కాలంలో 2.5 కోట్లకు పెరుగుతుందని దాని ప్రకారం మన వసతులను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రాపర్టీ టాక్స్ ఏడాదిలో 49 శాతానికి పెంచిన సిబ్బందికి అభినందనీయ మన్నారు.. దీన్ని 80 శాతం వరకు పెంచేలా కృషి చేయాలన్నారు.. గతంలో సక్రమంగా నిధులను ఖర్చు చేయకపోవటం వల్ల ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు విడుదల కాలేదన్నారు.. దేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ ఎక్కడ ఉన్నా వాటిని రాష్ట్రంలో అమలు చేసే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో సీఎఫ్ఎంఎస్ కంట్రోల్ లేకుండా మన పరిధిలోనే వచ్చే రాబడిన మనమే ఖర్చు చేసుకునేలా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి మన మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్, రోడ్లు, పార్కులు, స్ట్రీట్ లైట్స్ ప్రయారిటీ ప్రకారం మున్సిపల్ నిధులు ఖర్చు చేసేలా ప్రణాళికా బద్దంగా చేయాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు ఒక డ్రైవ్ చేపట్టి రూ. 500 కోట్లు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన ధ్యేయంగా పనిచేయాలన్నారు.. వర్క్ షాపులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్, మెప్మా ఎండీ తేజ్ భరత్, టిడ్కో ఎండీ సునిల్ కుమార్ రెడ్డి, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ ఎంకేవీ శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఈఎన్ సీ మరియన్న, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు, తదితరలు ఈ వర్క్ షాపులో పాల్గొన్నారు.




## పబ్లిసిటీ కాదు బాబూ.. మేలు ముఖ్యం

-మొదటిపేజీ తరువాయి

"ఆక్వా రైతుల పెట్టుబడిలో రొయ్యలకు వేసే మేత ప్రధానమైనది. గతంలో ఈ ఫీడ్‌పై 15 శాతం సుంకం విధించినప్పుడు కంపెనీలన్నీ కిలోకు రూ. 6. 50లు చొప్పున పెంచారు. ఫీడ్ తయారు చేసే ముడిసరుకులపై ఇప్పుడు సుంకం 15 శాతం నుంచి 5 శాతంకి తగ్గింది. అలాగే సోయాబీన్ రేటు కిలోకు గతంలో రూ. 105లు ఉంటే ఇప్పుడు రూ. 25లకు పడిపోయింది. మరి ముడిసరుకుల రేట్లు ఇలా పడిపోయినప్పుడు ఫీడ్ రేట్లు కూడా తగ్గాలి కదా? ఎందుకు తగ్గడంలేదు? ఈ దిశగా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. "అమెరికాకు ఎగుమతయ్యే రొయ్యలన్నీకూడా 50 కౌంట్ లోపువే. అమెరికాకూడా మన దేశంపై విధించిన టారిఫ్‌లను 90 రోజులపాటు వాయిదా వేసిన నేపథ్యంలో ఈ మేరకు ధరలు పెరగాలి కదా? ఎందుకు పెరగడంలేదు? టారిఫ్ సమస్యతో సంబంధం లేని యూరప్ దేశాలకు 100 కౌంట్ రొయ్యలు ఎగుమతి అవుతాయి. వీటి రేటుకూడా పెరగడంలేదు. ప్రభుత్వం నిర్ణయించిన రూ. 220ల రేటు కూడా రైతులకు రావడంలేదు. 100 కౌంట్ రొయ్యలకు రూ. 270ల రేటు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ..మా ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద ఎంపెవరింగ్ కమిటీ ఉండేది. ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ రైతులకు అండగా నిలిచేది. ఇలాంటి వ్యవస్థలను ఇప్పుడు అచేతనంగా మార్చేశారు. వెంటనే దీన్ని పునరుద్ధరిస్తూ రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి" అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## పాపం.. గంగరాజు...

## ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

## పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు. మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ రెండు పార్టీల్లోనూ ప్రచారం

**తిరుపతి :** ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

## సంపాదకీయం

# ఉరిశిక్షలు అమానవీయమా?

ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి. అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%. 'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్. మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు. 'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామర్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్రను ఉరి తీశారు. ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనడాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు. 'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు.మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామర్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరణశిక్షను ఆయుధంగా మార్చాలని నిర్ణయించుకున్న మైనారిటీ నాయకులు ఉన్నప్పటికీ, ఆటుపోట్లు మారుతున్నాయి. ప్రపంచం ఉరి నీడల నుండి విముక్తి పొందే వరకు ఇది సమయం మాత్రమే అంటూ అభిలాషను వ్యక్తం చేశారు.

# పీడిత జనబాంధవుడు జ్యోతిరావు పూలే



భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ь 52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచారు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చారు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు. 1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించారు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరు కాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడు వాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింప జేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేడ్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

# పార్కిన్సన్ సర్వసాధారణ వ్యాధి

18వ శతాబ్దంలో జేమ్స్ పార్కిన్సన్ అనే ఆంగ్లవైద్యుడు ఒళు ళ ఒణుకు వ్యాధి అనే పేరుతో మొదట దీన్ని నిర్వచించిన కారణంగా పార్కిన్సన్స్ వ్యాధి అంటారు. ఈ వ్యాధి వేదకాలం లోనే ప్రస్తావించ బడింది. ఆయుర్వేద సంహితలో అంటే ప్రాచీన భారతీయ వైద్యశాస్త్రంలో ఈ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స పేర్కొన బడ్డాయి. నాటి వైద్యశాస్త్ర నిపుణులు దీన్ని కంపవాత మన్నారు. 2500 సంవత్సరాలకు పూర్వమే నైజింగ్ అనే చైనా వైద్యశాస్త్రంలో దీని గురించిన ప్రస్తావన వుంది. కంపవాతం ఆయుర్వేద రీత్యా ఒక నరాల జబ్బు. ఈ వ్యాధి సోకిన మనిషి కదలికలో వ్యత్యాసం కనిపిస్తుంది. కూర్చొని, పడుకొని ఉన్నంతసేపూ బాగుంటాడు. కాని లేచి నిలబడి కదలబోతే శరీరం వణికి ఇటూ అటూ కదిలి పోతూ పడిపోతుంటాడు. పార్కిన్సన్ వ్యాధిని ఇప్పటికీ కారణం తెలియని వ్యాధిగానే పరిగణిస్తున్నారు. జన్యుపరంగా, పర్యావరణ కారణాలవల్ల ఈ వ్యాధి వస్తుంది. పర్యావరణ కాలుష్యం విషపదార్థాలు, ఎరువులు, డ్రగ్స్ (యాంటీ సైకోటికో, వాంతి వచ్చే మందులు) తయారీ, తరచుగా తలనొప్పి తదితర కారణాలతో పార్కిన్సన్ వ్యాధి ముడిపడి ఉంది. మెదడులో ఉత్పన్నమయ్యే డోపమైన్ కణాలు తగ్గిన పక్షంలో ఈ వ్యాధి వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు. ప్రొటీనోపతి (ప్రోటీన్లకు సంబంధించిన రుగ్మత) వల్ల పార్కిన్సన్ వ్యాధివచ్చే అవకాశముంది. పార్కిన్సన్ వ్యాధి సర్వసాధారణ వ్యాధి. ఇది సమాజంలో ప్రబలంగా ఉంది. 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు ఇది వస్తుంది. దీన్ని వృద్ధాప్యంలో వచ్చే అంగవైకల్య వ్యాధిగా పరిగణిస్తారు. "వణుకుడు రోగం" లేక "పార్కిన్సన్స్ వ్యాధి" నాడీ కణాలను (నరాల కణాలను) దెబ్బ తీయడం ద్వారా ప్రగతిశీల మెదడు దెబ్బకు దారితీస్తుంది. 'డోపమైన్' అని పలవబడే న్యూరోట్రాన్స్మిటర్ ద్వారా మెదడు అంతటా సంకేతాలు ప్రసరించే బాధ్యత ఈ నాడీ కణాలదే. సాధారణ పరిస్థితుల లో, మృదువైన, సమతుల్య కండరాల సమన్వయాన్ని డోపమైన్ సహాయంతో సాధించవచ్చు. ఈ డోపామైన్ అనే ఈ న్యూరోట్రాన్స్మిటర్ లేకపోవడం మూలంగానే "పార్కిన్సన్స్ వ్యాధి" లేక వణుకుడు రోగం మనుషుల్లో సంభవిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధి యొక్క ప్రారంభ మరియు అత్యంత సాధారణ లక్షణాలు శరీరంలోని అవయవాల్లోని ఎదో ఒక భాగంలో... చేతులు లేదా కాళ్ళు లేదా దవడ లోనైనా, వణుకుడు రావడం. చేయి విశ్రాంతి దశలో ఉన్నప్పుడు ప్రకంపన లేదా వణుకు సాధారణంగా గుర్తించ బడుతుంది, సాధారణంగా చూపుడు వేలుకు వ్యతిరేకంగా బొటనవేలు యొక్క కదలికను చూడవచ్చు. దీని రెండవ లక్షణం సాధారణంగా కండరాల పెడసరం లేదా కండరాలు బిగదీయడం. మనిషి స్వేచ్ఛా చలన వలయాల్ని కుంటుపరుస్తూ (పరిమితం చేస్తూ) అనియంత్రితమైన కండరాల పెడసరం లేక కండరాలు పట్టేయడ మనేది వణుకుడు వ్యాధి లక్షణం. వ్యాధికి గురైన వ్యక్తులు చేపట్టిన ఏదైనా పనియొక్క వేగంలో క్రమమైన తగ్గుదలను చూపుతారు. స్నానం లేదా తినడం వంటి సాధారణ కార్యకలాపాల్ని పూర్తి చేయడంలో కూడా వీళ్ళు అసాధారణంగా ఎక్కువసేపు తీసుకోవాల్సి వస్తుంది. సాపేక్షంగా అరుదుగా ఉండే లక్షణాలలో భయము, చొంగ కార్చడం, చర్మ సమస్యలు, మూత్ర సమస్యలు, లైంగిక అసమర్థత ఉంటాయి. వ్యాధి బాధితుడి వణుకుడు గణనీయంగా సదరు వ్యక్తి మాటల్ని మరియు చేతివ్రాతను దెబ్బ తీస్తుంది. వణుకుడు రోగానికి సంభావ్య కారణాలను గుర్తించడానికి పరిశోధన కొనసాగుతున్నప్పటికీ, అదిప్పటికీ తెలియదు. జన్యు కారకాలు మరియు కొన్ని పర్యావరణ పరిస్థితుల్ని వణుకుడు జబ్బుకు ప్రమాద కారకాలుగా భావిస్తారు.పార్కిన్సన్స్ వ్యాధిని అభివృద్ధి చేయడంలో జన్యు పరివర్తనలు ప్రమాద కారకంగా గుర్తించ బడ్డాయి, యాంటిసైకోటిక్ ఔషధాలను సేవించే వ్యక్తులు లేదా మెదడు అనారోగ్యంతో బాధపడుతున్న వారిలో లేదా గతంలో స్ట్రోక్ లకు గురై బాధపడుతున్న వ్యక్తులకు వణుకుడు రోగం సంభవించ వచ్చునని భావించ బడుతోంది. పరిస్థితిని నిర్ధారించడానికి నిర్దిష్ట రక్తం లేదా ప్రయోగశాల పరిశోధన లేనందున పార్కిన్సన్స్ వ్యాధి నిర్ధారణను గందరగోళంగా చెప్పవచ్చు. అంతే కాకుండా, లక్షణాలు తరచూ కీళ్ళ అసాధారణతలు లేదా విటమిన్ లోపాల వంటి ఇతర రుగ్మతలను అనుకరిస్తాయి.ఒక అర్హత కలిగిన న్యూరాలజిస్ట్ తో సలహా, సంప్రదింపులు తీసుకోవాలి. ఈ న్యూరాలజిస్ట్ కొంతకాలం పాటు లక్షణాలను పరిశీలించి, వ్యాధి పురోగతిని ఆపడమే లేక నియంత్రించడమో చేయగలరు. చికిత్సకు సంబంధించినంత వరకు, 'డోపమైన్' లోప పరిస్థితికి వివిధ రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఈ మందులు వ్యాధికి గురైన మెదడు బాగాలను ప్రేరేపించడం ద్వారా పని చేస్తాయి. అయితే, దీర్ఘకాలిక దశలో, ఈ మందులు దుష్ప్రభావాలను చూపుతాయి.మందులు వ్యాధి లక్షణాలను నియంత్రించ లేకుంటే, శస్త్రచికిత్స అవసరం కావచ్చు. మెదడును ప్రేరేపించటానికి ఎలక్ట్రోడ్లు ఉపయోగించడం ఇందులో జరుగుతుంది, ఇలా చేయడం ద్వారా వణుకుడ్ని ప్రేరేపించడానికి దారితీసే ప్రేరణల్ని అడ్డుకోవడం జరుగుతుంది. పార్కిన్సన్స్ వ్యాధి ఒక ప్రగతిశీల రుగ్మత. ఈ రుగ్మతకు ఖచ్చితమైన నివారణ లేదు. మానసిక ఆరోగ్యాన్ని, శారీరక చర్యల్ని చేపట్టే సామర్థ్యాన్ని కాపాడు కోవడమే ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తుల దీర్ఘకాలిక లక్ష్యాలుగా ఉండాలి.

# సృష్టికి మూలం అమ్మతనం

ఆడజన్మకు సార్థకత అమ్మతనం. కళ్ల ముందు నడిచే దైవం అమ్మ. పునర్జన్మను పొందినమరో బిడ్డకు ప్రాణం పోసే అమ్మతనం మహిళలకు దేవుడిచ్చిన అపూర్వ అవకాశం. మాతృత్వం ఓ అద్భుత దైవకార్యంతో సమానం. అమ్మకావడం స్త్రీకి తక్కిన అపురూపవరం. అత్యంత శక్తివంతమైన మాతృత్వం ఓ పరమ పవిత్ర కార్యం. ప్రాణాపాయం ఉంటుందని తెలిసి కూడా అమ్మతనమనే పేరును తెచ్చుకోవడానికి తాను గర్భిణిగా నవమాసాలు బిడ్డను మోసి, ప్రసవ వేదనను సంతోషంగా భరించి, కేరు కేరను ఏడ్చే నవజాత శిశువు స్వరాన్ని వింటూ నొప్పులను మరిచి మురిసి పోతుంది అమ్మ అయిన అతివ. గర్భిణిగా, ప్రసవంలో, ప్రసవానంతరం కూడా తల్లికి సురక్షిత ఆరోగ్యాన్ని అందించడం మన కనీస బాధ్యత అని గమనించిన "వైట్ రిబ్బన్ అలియెన్స్" సంస్థ చొరవతో ప్రతి ఏట 11 ఏప్రిల్ రోజున భారత దేశవ్యాప్తంగా "జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం (నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డే)" నిర్వహించడం 2003 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రేమ, త్యాగం, అవధులు లేని ధైర్యం అనే విలువలను ఇంధనాలుగా మలిచి మహిళ మాతృత్వాన్ని అనుభవిస్తుంది. మహాత్మాగాంధీ సతీమణి కస్తూర్బ గాంధీ జన్మదినం 11 ఏప్రిల్‌ను పురస్కరించుకొని జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం పాటించుట జరుగుతున్నది. 2025 జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం ఇతివృత్తంగా "మాతృ సంబంధ ఆరోగ్య సురక్ష సమానత్వం : ఏ తల్లిని వదల వద్దు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారతీయ మహిళలు లేదా తల్లులు ప్రమాదకర వాతావరణాల్లో జీవితాలను గడుపుతున్నారని, ప్రపంచ గర్భిణి మహిళల మరణాల్లో 15 శాతం వరకు భారతంలోనే జరుగుతున్నట్లు తేలడం విచారకరం. సాలీనా 44,000 మంది మహిళలు ప్రసవానికి ముందు, ప్రవ సమయంలో లేదా ప్రసవానంతరం సరైన వైద్య సేవలు అందని కారణంగా మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. మన దేశ గర్భిణులు, ప్రసవ సమయంలో లేదా ప్రసవం తర్వాత తల్లులు 12 శాతం వరకు మరణిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త తల్లుల మరణాలు 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరగడం గమనార్హం. 190 నుంచి 2015 వరకు 44 శాతం తల్లుల మరణాలు తగ్గడం, 2016 నుంచి 2030 వరకు ఒక లక్ష తల్లుల్లో 70 కన్న తక్కువ మరణాలు నమోదు అయ్యే విధంగా పలు కటుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. గర్భిణులు, ప్రసవ సమయం, ప్రసవానంతరం తల్లి, బిడ్డ సురక్షకు నాణ్యమైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి.

# ఈ నెల 27 నుండి వేడంగిలో గోగులమ్మ అమ్మవారి జాతర.

**ఈ నెల 13న నడివీధికి రానున్న అమ్మవారు.**

**పాలకొల్లు.ఏప్రిల్ 10. ప్రజా జ్యోతి (కొట్టి రామం.)** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత గోగులమ్మ అమ్మవారి జాతర ఈ నెల 27 నుండి 30 వరకు నాలుగు రోజులు పాటు వైభవంగా జరగనున్నదని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు కోట రామారావులు తెలిపారు జాతర నిర్వహణకు గోగులమ్మ అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను వేడంగి గ్రామ శివారులో ఉన్న గోగులమ్మ అమ్మవారి ప్రధాన ఆలయం నుండి గ్రామం మధ్యలో ఏర్పాటు చేసిన పూరి గుడికి ఈ నెల 13 న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తీసుకువస్తారు. అమ్మవారికి 15 రోజులు పాటు పూరి గుడి వద్ద నిత్య దూప దీప నైవేద్యాలు సమర్పిస్తారు అమ్మవారి నిత్య దర్శనం జరుగుతుంది.. ఈనెల 27న అమ్మవారికి కాలువ వద్ద గ్రామ సేవ, 28న గ్రామంలో గ్రామ సేవ జరుగుతుంది, 29 తేదీన రాత్రి గరగల నృత్య ప్రదర్శన వివిధ కళా రూపాల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద కళారూపాలతో తెల్లవారుజాము వరకు జాతర జరుగుతుంది. 30న సాయంకాలం అమ్మవారికి పూరి గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించిన అనంతరం అమ్మవారిని ప్రధాన ఆలయానికి సాగనంపుతారు. అనంతరం ఆలయం వద్ద భక్తులు అమ్మవారి దర్శన కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆలయం వద్ద పెద్ద ఎత్తున



తీర్థం జరుగుతుంది. జాతర సందర్భంగా గోగులమ్మ అమ్మవారి ప్రధానాలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. ఆలయ పరిసర ప్రాంతాలలో విద్యుత్ అలంకరణ పనులు చేపట్టారు. గ్రామ రైతులు, దాతలు భక్తుల సహాయ సహకారాలతో ఎంతో వైభవంగా నిర్వహించే ఈ జాతరకు గ్రామానికి చెందిన ఆడపడుచులు, హైదరాబాద్, తదితర ప్రాంతాలలో ఉంటున్న గ్రామ వాసులు తరలిరానున్నారు. జాతరకు ప్రతి ఇల్లు ఆడపడుచులు,బంధువులు, కొత్త అల్లుళ్ళు కొత్త కోడళ్ళతో



కలకలాడుతూ ఉంటుంది. అమ్మవారి జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జుయల్ ఓరం జాతీయ సంస్కృత

# విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు(ఎన్. ఎస్. యు)





**ఏప్రిల్ 10, (ప్రజా జ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జుయల్ ఓరమ్ తిరుపతిలో గల జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొ.జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి కేంద్ర మంత్రిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తరువాత, మంత్రి జుయల్ ఓరం ఎన్ ఎస్ యు అధికారులతో సంభాషించారు. గిరిజన విద్యార్థులకు కేంద్ర గిరిజన స్కాలర్‌షిప్‌ల కోసం హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆయన శ్రీ జగన్నాథ ఆలయాన్ని సందర్శించి, జాతి సంక్షేమం కోసం ప్రార్థించారు. సంస్కృత భాష ప్రమోషన్ కోసం ఉన్నత స్థాయి చర్యలు తీసుకున్నందుకు వీసీ ని ఆయన అభినందించారు. ఎన్ ఎస్ యు సంస్కృత అధ్యయనాలలో భారతదేశంలో అగ్రస్థానంలో ఉంది అని అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని మన భారతీయ విజ్ఞానాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు.. అనంతరం ఉపకులపతి, ఇతర అధికారులతో కలిసి శాలువా, పుష్పగుచ్ఛాలతో కేంద్ర మంత్రిని సత్కరించారు. కేంద్ర మంత్రి ఎన్ ఎస్ యు ని సందర్శించి మన శాస్త్రాలు , భారతీయ సంస్కృతిపై ఆసక్తి చూపడం గర్వించదగిన విషయమని ప్రొఫెసర్ కృష్ణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిశా చైర్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్ పాండా యూనివర్సిటీ అధ్యాపకులు, అధికారులు పాల్గొని మంత్రికి ఘనస్వాగతం పలికిన వారిలో ఉన్నారు

# ఏప్రిల్ 11, 12 తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్ధ ముక్కోటి

**ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులకు అనుమతి**

**తుంబురు తీర్ధ ముక్కోటికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు**

**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఏప్రిల్ 11, 12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఏప్రిల్ 11, 12వ తేదీల్లో ఉదయం 05 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా



చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

## వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేద్దాం: రాయల్ రంగ

**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే బైక్ ర్యాలీలో పాల్గొనవలసిందిగా రాయల్ రంగ హిందూ బంధువులందరినీ, కోరడమైనది. ఈ బైక్ ర్యాలీ పట్టణంలోని పాత గుంతకల్లు బీరప్ప గుడి దగ్గర నుంచి కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం వరుకు నిర్వహించడం జరుగుతున్నది. కావున



ప్రతి ఒక్క హిందూ బంధువు లందరు భారీ సంఖ్యతో హాజరై ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేసి శ్రీ ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ మృతదేహానికి అంతిమ సంస్కారం

**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఉదయం అడ్మిట్ అయి గుర్తుతెలియని 60 సంవత్సరాల వృద్ధుడు బుధవారం మధ్యాహ్నం మరణించడం జరిగింది. హాస్పిటల్స్ సిబ్బంది రెండవ పట్టణ పోలీస్



స్టేషన్ వారికి సమాచారం అందించగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వారు ఆ నలుగురు సేవా సమితి సభ్యులకి సమాచారం ఇవ్వగా గురువారం ఉదయం పాత గుంతకల్లు లో ఉన్న హిందూ స్మశాన వాటికలో వారి అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్,ప్రదీప్ ఆచారి,భాగ్యరాజ్,వంశీ, స్నేహ,రవీంద్ర, వేణు, శ్రీనివాసులు,భాస్కర్, మరియు రెండవ పట్టణ కానిస్టేబుల్ దూద్ పేరా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోహినీ అలంకారంలో జగన్మోహనుడు





**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనాకారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది. దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తున్నారు. వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణంలోని స్థానిక నాలుగో వార్డ్ పిఎండి కాలనీ నందు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా సి ఓ వరలక్ష్మి,ఆర్డిటి కౌన్సిలర్ సునీత ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీ వాసులంతా వారు ఏర్పాటు చేసుకున్న హుండి లను పగలగొట్టి అందులో ఉన్న రూపాయలను ఆర్డిటి వారికి అందజేశారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి రోజున ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమము ద్వారా వచ్చిన నిధి ని అనాధ పిల్లలకు విద్య, ఆరోగ్య సంరక్షణ కోసం ఉపయోగిస్తామని సి ఓ వరలక్ష్మి, ఆర్డిటి కౌన్సిలర్ సునీత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబిటి ప్రియాంక, సి డి సి మెంబర్లు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు: టిటిడి ఈవో జె .శ్యామల రావు





**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి/ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట కోదండరామ స్వామి వారి కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో జె శ్యామల రావు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు, శ్రీవారి సేవకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గ్యాలరీలలో ఉండే భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన స కల్యాణ తలంబ్రాలు, స్వామి వారి ప్రసాదం, అన్నప్రసాదాలను క్రమపద్ధతిలో అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాహనాల పార్కింగ్, గ్యాలరీలోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణలో క్రమపద్ధతి పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టిటిడి ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. స్వామి వారి మీద భక్తితో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులను ఈవో అభినందించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులతో సంయమనంతో ఉండాలని పోలీసులను కోరారు. గ్యాలరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో హర్షవర్ధన్ రాజు, ఇతర శాఖల టిటిడి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు అమలు జరగడం లేదు...

## ప్రభుత్వాలు మారుతున్న గాని అధికారుల తీరు మారడం లేదు....

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్

## జిల్లా అంతటా ఉన్నది మద్యం షాపులా లేకపోతే బారు షాపులా.?

## మద్యం దుకాణాల పై ఎక్సైజ్ పోలీస్ అధికారుల సీత కన్ను




**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** మద్యం షాపుల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు అమలు జరగడం లేదు...ప్రభుత్వాలు మారుతు న్న గాని అధికారుల తీరు మారడం లేదు.... సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన పట్టణం లోని బి టి పక్కిరప్ప భవన్ నందు సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశనికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జగదీష్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు అమలు జరగడం లేదు.చంద్రబాబు నాయుడు పదే పదే మద్యం దుకాణాలు నిర్దేశిత సమయాల్లోనే పనిచేయాలి,బెల్టు షాపులు పెట్టకూడదని,మద్యం ఎమ్మార్పీ ధరకే అమ్మాలని చెప్పేవారు. కానీ సమయం నిర్ణయించి అమలు జరపడం లేదు. అదే విధంగా ఎమ్మార్పీ రేటు కన్నా అధికంగా మద్యం అమ్ముచున్నారు.బెల్ట్ షాపులు ప్రతి గల్లీలోనూ గ్రామంలోనూ నడుస్తున్నా యి.ఇక ఆఖరుకు కర్ణాటక మద్యం కూడా ఏరులై ప్రవహిస్తోంది.ప్రతి మద్యం షాపు బారులా నిర్వహిస్తున్నా రు.ఎక్సైజ్ అధికారుల అవినీతికి అంతులేకుండా పోయింది.కఠినంగా ఆదేశాలు ఇచ్చినా ఎక్స్ఛేంజ్ శాఖ అధికారులు పూర్తిగా లంచాల కు పాల్పడతూ రాత్రి 11.12 గంటలు అయినా కూడా మద్యం అమ్మేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు.దీనిని అడ్డు అదుపు లేకుండా అయిపో తుంది.ఎక్స్ఛేంజ్ పోలీస్ మీద చర్యలు తీసుకోవాలి.గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ఈ మద్యం విషయంలో టిడిపి తో కలిసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మద్యం ధరలపై ఎన్నో ధర్నా కార్యక్రమాలు కలిసి చేయడం జరిగింది.ఈ మద్యం దుకాణాల పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా గాడిదప్పిం ది.ముఖ్యమంత్రి ఆదేశాలను అమలులో పెట్టుటకు స్థానిక ప్రజాప్రతినిధులు గట్టిగా ప్రయత్నం చేయాలి.రెవెన్యూ, మున్సిపాలిటీ,కార్యాలయా ల్లో ప్రజల సమస్యలు ఏ మాత్రం పరిష్కారం కావడం లేదు.ఎన్ని గ్రీవెన్స్ లు పెట్టినా, ప్రజా దర్బార్లు పెట్టి నా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రజల సమస్యలపైమాట్లాడడానికి వెళ్తే ప్రతిపక్ష నేతలకు ఈ ప్రభుత్వ అధికారులు ఉద్యోగుల కొరత ఉందని అనే సాకలు మాత్రం చెబుతున్నా రు.ఈ ఎన్డీఏ ప్రభుత్వం వాట్సాప్ లో 200 సేవలు ప్రజలకు అందిస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటూ తిరుగుతున్నా రు.ఈ ప్రజా ప్రతినిధులు ప్రజల అభివృద్ధి పై దృష్టి పెట్టడం లేదు. ఎమ్మెల్యే హోదాలో ఉన్నవారి కి ప్రజలపై ఇంకిత దృష్టి పెట్టడంలో చాలా వైఫల్యం చెందుతున్నా రు.ఎమ్మెల్యేలు కావచ్చు సరిగ్గా ప్రజల తో మమేకమై పనిచేయడం లేదు.ఒకే ఒక్క ఉరవకొండ నియోజకవర్గలొ మాత్రం ఆ ఎమ్మెల్యే అభివృద్ధి పై దృష్టి పెట్టి,పైగా వివాద రహితంగా ఉంటూ,ఎలాంటి అవినీతి ఆరోపణలు,లేకుండా పనులు చేసుకుంటూ పోతున్నారు. ప్రజల పక్షాన ఉండి సమస్యలను పరిష్కార దిశలో వెళు తున్నారు.ఈ ఉరవకొండ నియోజకవర్గం పై విమర్శలు కావచ్చు,గొడవలు కావచ్చు లేవు.ఉరవకొండ నియోజకవర్గంలో పాలన సాగుతుంది.ఈ ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి.గానీ అధికారులు తీరు మాత్రం ఏ మాత్రాన మారడం లేదు. ప్రజా సమస్యల పరిష్కారం లొ మార్పు కనిపించాలి. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఖచ్చితమైన మార్పు కనిపించాలి. రాష్ట్ర నికి అభివృద్ధి వైపు నడిచే విధంగా తీసుకువెళ్లాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గోవిందు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,మండల కార్యదర్శి రాము రాయల్, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్,సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించు కోవాలి.సిపిఎం.



**పోడూరుఏప్రిల్10,ప్రజాజ్యోతి న్యూస్:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ చేసిననిర్ణయాన్ని తక్షణమేవెనక్కితీసుకోవాలని సిపిఎం మండల కన్వీనర్ కాకరవెంకటేశ్వర్లుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను సిలండర్ రూ50 పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం పోడూరు కొత్తపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా నిర్వహించి నిరసనలు తెలిపారు.ఈ సందర్భంగా కాకర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బీజీపీ ప్రభుత్వం అన్నింట ధరలనుపెంచిప్రజలజీవితాలను నట్టేట ముంచేస్తుందని విమర్శించారు.అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గిన దీనికి అనుగుణంగా పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజలపై భారాలను తగ్గించవలసిన కేంద్ర ప్రభుత్వం సామాన్య పేద ప్రజలపై ఈ రకమైన భారలవెయ్యడందారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే పెంచిన గ్యాస్, ఎక్సైజ్ సుంకం రద్దు చేయాలన్నారు. భారీగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీ
యూ మండలశాఖ కార్యదర్శి బూరాబత్తుల వెంకట్రావు , పిల్లి ప్రసాద్ , నమ్మితి శాంసన్, బండి శ్రీను, గల్లి బ్రహం, నందిశ్వరుడు, దొంగ నాగమణి, చెల్లబోయిన దుర్గాభవాని,సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఏవిఆర్,లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలి




**బద్వేల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ఏ వి ఆర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి రఘునాథ్ గారికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో ఏవిఆర్ స్కూల్ మరియు లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ లలో విద్యార్థినిలపైన అసభ్యకరంగా, లైంగికంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని వారిపైన ఫోక్సో యాక్ట్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల పైన అలా ప్రవర్తించిన వారిపైన సెక్షన్లు తగ్గించి మామూలు కేసులు పెట్టడం సరైంది కాదని ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినిలకు రక్షణ కల్పించాల్సినటువంటి యాజమాన్యం తప్పుడు అలవాట్లకు గురైనటువంటి ఉపాధ్యాయులకు సపోర్ట్ చేయడం చాలా దుర్మార్గమన్నారు. పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా కలెక్టర్ గారు ప్రవేట్ పాఠశాలలపై నిఘా ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు. తప్పుడు ప్రవర్తనతో చూస్తున్నటువంటి ప్రైవేట్ ఉపాధ్యాయులను వారు చేర్చుకునేటప్పుడు వారు క్వాలిఫికేషన్ తో పాటు వారి ప్రవర్తన కూడా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్వాలిఫికేషన్ లేనటువంటి ఉపాధ్యాయులను తక్కువ జీతాలు ఇచ్చి స్కూల్స్ లో పెట్టుకోవడం వలన వారి ప్రవర్తన సరిలేఖ విద్యార్థుల పైన ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వారిపైన ఫోక్స్ యాక్ట్ అమలు చేసి ఇంకొకరు ఎవరైనా విద్యార్థినిల జోలికి పోవాలంటే భయం కలిగేటట్టు చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. ఇలాంటి కామాంధులు అయినటువంటి ఉపాధ్యాయులు అన్వర్, పెంచలయ్యలను కఠినంగా శిక్షించాలని వారికి సపోర్ట్ చేస్తున్నటువంటి ఆ యాజమాన్యాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని అలా చేస్తే మిగతా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి భయం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే ఏవిఆర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలని లేని పక్షంలో ఆ పాఠశాలల ఎదుట డివైఎఫ్ఐ యువజన సంఘం మరియు మిగతా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్.కె ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజ్, సుధాకర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ



**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి/ఒంటిమిట్ట** ఒంటిమిట్టలో శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను గురువారం సమర్పించారు. మొత్తం 120 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద సూపరింటెండెంట్ హనుమంతయ్య, అర్చకులు శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం మూడు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఢిల్లీ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 14 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, మూడు ఏళ్లుగా అయోధ్యకి, 8 ఏళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని కళ్యాణ అప్పారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సభ్యులు..




**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకుడు నందమూరి కల్యాణ్ రామ్, ప్రముఖ సినీ నటి విజయశాంతి, చిత్ర దర్శక నిర్మాతలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. నందమూరి కల్యాణ్ రామ్, విజయశాంతిని చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. సెల్ఫీలు, ఫొటోలో దిగేందుకు ఎగబడ్డారు. దర్శన అనంతరం ఆలయం వెలుపల విజయ శాంతి మీడియాతో మాట్లాడుతూ%ౌ%. శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 18 వ తేదీ అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విడుదల కానుందని%ౌ%. చిత్రం ఘనవిజయం సాధించాలని అన్నారు. అనంతరం కళ్యాణ్ రామ్ మీడియాతో మాట్లాడుతూ%ౌ%.. స్వామి వారి దర్శనం ఎంతో ఆనందంగా ఉందదని%ౌ%. 18న విడుదల అవుతున్న సినిమాకు ప్రేక్షకులు ఆదరించే విధంగా శ్రీవారు ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రం చిత్రీకరణ పూర్తి అయింది. 18 న చిత్రం విడుదల కానుంది. ప్రమోషన్ లో భాగంగా చిర్ర బృందం పలు ప్రాంతాల్లో పర్యటన చేస్తూ వస్తుంది.

## ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటం ఉండాల్సిందే : సామంచి శ్రీనివాస్.





**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి), తిరుపతి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కూడా పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కోరారు. సామాన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరుపతిలో తుడ , సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలను గోడకు తగిలించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధానమంత్రి ఫోటోను ఉంచేలా చొరవ తీసుకోవాలని తధానుగుణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు కూడా ఇవ్వాలని కోరారు . ప్రధాన మంత్రి ని అందరూ గౌరవించాలని లేనిపక్షంలో ప్రతి మండలంలో మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యకర్తల ఖర్చులతో ప్రధానమంత్రి ఫోటోలు పెట్టడానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ యువమోర్చా నాయకులు పార్థసారథి జీవన్ రాయల్ చింతకాయల రవి, ఓం ప్రకాష్, చంద్రశేఖర్ ,దీపక్ యాదవ్, నేహా ప్రసాద్ ,రవి ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో టీటీడీ పారిశుధ్య శాఖ సేవలు బేష్...



దాదాపు 3500 మంది సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు
ఎప్పటికప్పుడు కళ్యాణ వేదిక ఆలయం మాడవీధులు పరిశు భ్రంగా ఉంచడానికి కార్యాచరణ.




**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి/ఒంటిమిట్ట** ఆంధ్ర అయోధ్య, ఏకశిలా నగరం అయినా ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది ఈ నేపద్యంలో "క్లీన్లి నెస్ ఇస్ నెక్స్ట్ టు గాడ్లి నెస్ "అంటే పరిశుభ్రత దైవత్వం తర్వాత స్థానంలో ఉంటుందని అర్థం.ఈ వాక్యాన్ని జాతి పిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ వాక్యాన్ని నిజం చేస్తూ టిటిడి పారిశుద్ధ్య శాఖ వారు టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, టిటిడి అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ఆదేశాల మేరకు టీటీడీ జేఈవో వి వీరబ్రహ్మం కార్యాచరణలో టిటిడి హెల్త్ ఆఫీసర్ బి సునీల్ కుమార్ హెల్త్ యూనిట్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలకు శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి తమదైన శైలిలో ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు పారిశుధ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య శాఖ వారు తమ సేవలను అందిస్తున్నారు.పురవీధులను, వాహనాలు ఊరేగే మాడవీధులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడానికి అహర్నిశలు పాటుపడ్డారు. ఈ మహాక్రతువులో దాదాపుగా 3500 మంది పారిశుద్ధ్య కార్మికులు తమ సేవలను అందిస్తున్నారు. ముఖ్యంగా దాదాపుగా 60 వేల మంది భక్తులు వేచి ఉండడానికి ఏర్పాటుచేసిన 147 గ్యాలరీలలో, 11 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన షెడ్లలో అన్న ప్రసాదాలను వాటర్ బాటిళ్ల ను అందిస్తారు. ఆ అన్నప్రసాదాలు స్వీకరించిన తర్వాత వచ్చే చెత్తను అలాగే కాళీ వాటర్ బాటిళ్లను ఎప్పటికప్పుడు ఏరి వేయడానికి పారిశుద్య కార్మికులు ఎల్లవేళలా నిమగ్నమై ఉంటారు.. అధిక సంఖ్యలో భక్తులు గుమ్మి గూడె చోట ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్లను జల్లి, ఫినాయిల్ ను పిచికారి చేసి అంటూ వ్యాధులు ప్రబలకుండా ముఖ్యపాత్ర పోషించారు. పారిశుద్ధ్యనికే అధిక ప్రాధాన్యతను ఇచ్చి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు. గతంలో కంటే ఈసారి పారిశుద్ధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని భక్తులందరూ టిటిడి పారిశుద్ధ శాఖ సేవలు బేష్ బేష్ అంటున్నారు.

## పేద ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి నటరాజ్ దియేటర్ ఎదురుగా ఉన్న శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల నిడదవోలు వారి "విజన్ సెంటర్ "నుండి ఉచిత కంటి ఆపరేషన్స్ నిమిత్తం 24 మందిని గురువారం నిడదవోలు తీసుకువెళ్లడం జరిగిందని ఇన్చార్జి డాక్టర్. సి.హెచ్. నాగరాజు తెలియచేశారు. తాళ్లపూడి లో ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి నేత్ర పరీక్ష కేంద్రంలో ప్రతి రోజూ తాళ్లపూడి మండల చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేయబడునని ఆయన తెలిపారు. కాబట్టి తాళ్లపూడి మరియు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వలసలు నివారణకు ఉపాధి హామీ పనులు

ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

మాజీ పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,టీడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామి పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ . ఎ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ,జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు అన్నారు. పొందూరు మండలం గోకర్ణ పల్లి గ్రామంలో ఉపాధి హామి పనులను ముమ్మరంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి ఉపాధి హామీ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. ఉపాధి హామీ పనుల వల్ల ప్రజలు వలసలు పోకుండా ఉన్న ఊరిలోనే పని చేసుకోవచ్చునని తెలిపారు. చెరువులను సమర్థవంతంగా అభివృద్ధి చేయడం తో పాటు కాల్వల్లో పూడిక తీసివేత , చెరువు గట్లు పటిష్ఠం చేయడం తదితర పనులు చేపట్టడం వలన ఉపయోగకరంగా ఉంటుందన్నారు.కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనులు చేపడుతూ కూలీల జీవనానికి భరోసా ఇచ్చిందన్నారు. . వీటిని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు చేపట్టి కూలీలకు కనీస కూలీ వచ్చేలా క్షేత్ర సహాయకులు , టెక్నికల్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు ,నాగేశ్వర నాయుడు ,మాజీ సర్పంచ్ చక్రధర్ నాయుడు ,నీటి సంఘం అధ్యక్షులు చిగిల పల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జీలుగుమిల్లి టిడిపి నాయకులు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**(ప్రజాజ్యోతి న్యూస్ )/జీలుగుమిల్లి** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ పుట్టినరోజు సందర్భంగా జీలుగుమిల్లి మండల నాయకులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు ఏలూరు జిల్లా టిడిపి రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం తెలియజేసారు. ఎంపీ మహేష్ నిండు నూరేళ్ళు అయురారోగ్యలతో, జీవించాలని , జాతీయ రహదారుల మరమ్మత్తుల విషయంలో,అదేవిధంగా రైతుల పక్షపాతిగా పార్లమెంట్ లో తన వాణి వినిపించడమే కాకుండా,నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎంపీగా తన పరిధిలోకి వచ్చే అన్ని నియోజకవర్గాలలో కుంటుపడిన సమస్యలను తెలుసుకొని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఎంపీ పుట్టా మహేష్ ఎంతో కష్టపడుతున్నారని, ఎంపీ గా ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అధికారులతో,ఎమ్మెల్యే లతో కలిసి ఐకమత్యంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు .ఎంపి పుట్టా మహేష్ సేవలను సోమ సుందరం కొనియాడారు. ఈ కార్యక్రమంలో



మండల టిడిపి అధ్యక్షులు సాయి, మాజీ జెడ్పిటిసి రాజబాబు, బూతులేవుల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు వృత్తివిద్యలో నైపుణ్యం చాలా అవసరం




**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యార్దులు విద్యతో పాటు వృత్తివిద్యలో నైపుణ్యం చాలా అవసరం అని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హెచ్ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 9 , 10వ తరగతి ,ఇంటర్ విద్యార్థుల కు వృత్తి విద్యా కోర్సుల్లో బాగంగా అపారల్ , మెడ్ అప్స్ టైలిరింగ్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటర్న్షిప్ కోసం స్థానిక టైలరింగ్ షాపు బోటిక్ , మగ్గం వర్క్ వంటి వాటి యందు ఆసక్తి కలిగిన విద్యార్థులు ఇంటర్నె షిప్ నేర్చుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ విద్య కన్సల్టెంట్ బి రాజశేఖర్ , జిల్లా జి సి డి వో నీరజాక్షి , జిల్లా ఒకేషనల్ కోఆర్డినేటర్స్ బి తిరుపతి రావు ,శంకర్ రావు పర్యవేక్షించారు. స్కూలు ఒకేషనల్ ట్రైనర్ సీపాన మాలతి పాల్గొన్నారు.ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందిస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

# రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం. ఎమ్మెల్యే పితాని

పోడూరు /పెనుమంట్ర, ఏప్రిల్10 ప్రజాజ్యోతి న్యూస్. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలం ఆలమూరు లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు ధాన్యాన్ని కొనుగోలు చేసి సొమ్ము చెల్లించకుండా కాలయాపన చేసిందని రైతుల నుండి రైస్ మిల్లర్లు ధాన్యాన్ని లూటీ చేశారని గుర్తు చేశారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని రైతులకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బు జమ చేస్తామని చెప్పి 24 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బు జామ చేసామని చెప్పారు. నియోజకవర్గంలో 56 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తున్నామని చెప్పారు. రైతు స్థాయికింగా గిట్టుబాటు ధర కలిగిన వరి వంగడాలను రైతులకు అందించాలని మార్టేరు వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల సూచనలు సలహాల మేరకు విదేశాలకు ఎగుమతి చేసే వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతుకు ఆదాయం వస్తుందని అన్నారు కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తుందని అన్నారు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పురుగు మందులు పిచికారీ చేసి డ్రోన్ యంత్రాల యంత్రాల సాయంతో మందు



పిచికారి చేసే యంత్రాలు రైతులు అందిస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని రైతులకు మేలు కలిగించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నీటి సంఘాలను ఏర్పాటు చేసి దాల్వాకు సాగునీరు ఎద్దడి రాకుండా నివారించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సబ్ కలెక్టర్ దాసిరాజు, పెనుమంట్ర డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెలగల బులిరామిరెడ్డి ఆలమూరు నీటి సంఘం అధ్యక్షులు ఇందుకూరి వెంకట నరసింహారాజు( చెరుకువాడ రాజు) కడలి ఏడుకొండలు తేతలి వెంకటరామారెడ్డి పెనుగొండ ఎంపీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారాయి, గంజాయి,మత్తు పదార్థాల వల్ల జరిగే అనార్థాలపై అవగాహన




**తూర్పుగోదావరి జిల్లా , తాళ్లపూడి మండలం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి న్యూస్** నాటు సారా, గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా తీర్చి దిద్దాలనే ఉద్దేశం తో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నవోదయం 2.%ూ% కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ. జి సత్యనారాయణ ఆధ్వర్యంలో తాడిపూడి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా తాడిపూడి గ్రామంలో డ్రగ్స్ దూరంగా ఉండాలని ప్రచారం చేసి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలి అని వాటి వల్ల జరిగే నష్టాలను ప్రజలకు ఎస్సై రవికుమార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు యువత పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

**బద్వేల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** గురువారం నాడు బద్వేల్ మండలం తొటిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సంజీవిని హాస్పిటల్ బద్వేల్ డాక్టర్ శివ లలిత స్త్రీ వ్యాధి నిపుణురాలు వచ్చి గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించారు.,ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ లలిత గారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహార లోపం రక్తహీనత లేకుండా గర్భిణీ సమయంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు సురక్షిత కాన్పులను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కష్టతరమైన వారిని గుర్తించి ప్రత్యేక స్కానింగ్ కొరకు పై ఆసుపత్రులకు వైద్య పరీక్షల కొరకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ బి.వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ కె. చంద్రావతి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. వెంకటమ్మహెల్త్ సూపర్వైజర్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య పరీక్షలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలు తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పులు జరుగుతే జననీ సురక్ష యోజన, శిశు జనని సురక్ష పథకాల 108, 102 వాహనం ద్వారా అందజేయు సేవలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానంతరము గర్భిణీ స్త్రీలందరికి వీరపల్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం వారు ఏ. ఎన్. యం,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశా కార్యకర్తలు కలిసి అల్పాహారము ఏర్పాటు చేసి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి మల్లేష్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమము ప్రతినెల 9,10 వ తారీఖున జరుగుతుంది కాబట్టి




ప్రతి గర్భిణీ స్త్రీలు, కష్టతరమైన గర్భిణీ స్త్రీలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యము పరీక్షలు చేయించి 102,108 సేవలు ఉపయోగించుకోవలసినదిగా పేర్కొన్నారు. అదేవిధంగా పూర్వస్థ పిండ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరము కావున బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకొని పోయి బాలికల యొక్క నిష్పత్తి పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్. బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్, జె. చంద్రావతి కమిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై పోలీసుల ఉక్కుపాదం





నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు
మాదక ద్రవ్యాల నివారణకు డ్రోన్లు ,సీసీ కెమెరాలు
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
ఎస్. ఐ సత్యన్నారాయణ

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బంది తో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్,రాపాక జంక్షన్ , కొంచాడ రైల్వే స్టేషన్ పరిధిలో గంజాయి , ఇతర అసాంఘిక కార్యకలాపాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రాణాలకు హాని కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగం ,విక్రయం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించిన , సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా , విక్రయించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్రం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి






- బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్..
- ఎంపీ అధ్యక్షతన దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ సమావేశం..
- అభివృద్ధి పనులు అలసత్వం లేకుండా పూర్తి చేయాలి..
- జిల్లాను అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు..
- రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పది రకాల కార్యక్రమాలు..
- ముఖ్యమంత్రి దిశ నిర్దేశంలో అమలు..
- మండల కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు..
- ఈనెల 15లోగా రహదారి మరమ్మతు పనులు పూర్తి..
- అధికారులకు ఎంపీ దిశ నిర్దేశం..

**బాపట్ల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగాపూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండాపూర్తి చేయాలని అన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాల న్నిటిని ప్రజలకు చేరువు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకు రావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తం తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలాలను గుర్తించి ఆ మండలాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకో బోతున్నట్లు ఆయన చెప్పారు . జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మండల కేంద్రాల్లో లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే చేపట్టి శిక్షణ ఇవ్వడానికి గుర్తించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడాని కి చర్యలు తీసుకోవాల ని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి త్రాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ 3500 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. అమృతధార మెగా ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగునీటి కొళాయిని ప్రభుత్వ మంజూరు చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో గ్రామీణ 2.0 పథకం క్రింద పేదలకు గృహాలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన గృహనిర్మాణశాఖ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణశాఖ మంజూరు చేసిన లేఅవుట్లలో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యము, రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. గతం లో పాత స్కీములో గృహాలు మంజూరైన వారు ఇప్పుడు కొత్త స్కీం లోకి తీసుకొచ్చే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు, సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 1.48 కోట్ల రూపాయల తో మూడు అంతస్తుల పాఠశాల భవనము మంజూరు చేశారని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించ డానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి సోమవారం నిర్వహిస్తు న్నామని ఆయన చెప్పారు. వికలాంగులుమరియు గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు 149 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని తెలిపారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి అవసరాల కోసం 455 గ్రామపంచాయతీలో 1091 త్రాగునీటి పథకాలను సాగర్ నీటితో నింపామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గ్రామీణ్ 2.0 పథకం క్రింద గృహాలను నిర్మించ డానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి ,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ పై విద్యార్థినిలకు అవగాహన..






**బాపట్ల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలోని డాక్టర్.ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ మరియు టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో శక్తి యాప్ పై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ మరియు టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు "శక్తి యాప్" గురించి మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తీ యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ "శక్తి యాప్" మహిళల భద్రత కోసం రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు. యాప్ లో మహిళలకు అవసరమైన సమాచారం పొందు పరచబడి ఉందన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్, అత్యవసర ఫోన్ నెంబర్లు, దగ్గరలోని పోలీస్ స్టేషన్, కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల పిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల శక్తీ బృందం ఎస్ఐ పి.జనార్దన్ రావు, ఉమెన్ ఏ.ఎస్.ఐ ఎల్.లక్ష్మీరాజ్యం, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వాసవి ఫంక్షన్ హాలులో పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం.

బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు.



**(ప్రజాజ్యోతి న్యూస్)/ జీలుగుమిల్లి :** పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం బుధవారం కొయ్యలగూడెం లోని వాసవి పంక్షన్ హాలు నందు జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆవిర్భావ వారోత్సవాలు లో భాగంగా పార్టీ నిర్ణయించిన కార్యక్రమాలు చెయ్యాలి అని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లిన. నిర్మలా కిషోర్ తెలిపారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శుభద్రాదేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోరగం. వెంకటలక్ష్మి, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి మోడేపల్లి నాగు. శ్రీనివాస్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా. సత్యన్నారాయణ కార్యదర్శులు జట్లా.రాంబాబు చాట్రాతి ప్రసాద్ జిల్లా గిరిజన మోర్చా కాంచనమాల నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి. రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం నూతన నియామకం చేసిన నియోజకవర్గం మండలాల అధ్యక్షులు,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు వాసు, వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. నాగదుర్గ అనిల్ ( బాలకృష్ణ ),జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల.రాంబాబు టీ. నరసాపురం మండల అధ్యక్షులు దామిశెట్టి. విశ్వనాథ్ సాయి పోలవరం మండల అధ్యక్షులుకరిబండి. శ్రీనివాస్ కు శాలువలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రియా శీల సభ్యులు పాల్గున్నారు.

## గజ్జనపూడి లో ఘనంగా గింజల వారి గంగాలమ్మ తల్లి గాబు సంబరం




**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు –** ప్రత్తిపాడు: మండలంలోని గజ్జనపూడి గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ దగ్గర ఉన్న గింజల వారి గంగాలమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా గంగాలమ్మ తల్లి గాబు సంబరం నిర్వహించారు. సంప్రదాయ వృత్తి అయిన తప్పడి గుళ్ళు (గరిడీ)లు పాటలు పాడినారు . అనంతరం భారీ ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల కూడా గంగాలమ్మ తల్లి అమ్మవారిని భక్తులుగా మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకున్నారు

## పౌష్టికాహారంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.




**పోడూరు / ఆచంట, ఏప్రిల్ 10,ప్రజాజ్యోతి న్యూస్.** పౌష్టికాహారంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి వి ఎస్ ఆర్ ఎస్ స్వర్ణ కుమారి అన్నారు. కొడమంచిలి పంచాయతీ పరిధి టీ. మెరక గ్రామంలో గురువారం గర్భిణీ స్త్రీలు బాలింతలకు పౌష్టిక పక్వాడ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణకుమారి మాట్లాడుతూ బాలింతలు తమ బిడ్డకు పాలు ఇచ్చినప్పుడే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లల ఆరోగ్యం పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరికి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డి పుష్పరాజ్యం, అంగనవాడి కార్యకర్త పి.బే కుమారి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి మాజీ సీఎం ను కలిసిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,మండల నాయకులు..







**తుగ్గలి ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి న్యూస్ )** పత్తికొండ మాజీ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్, వైసిపి మండల కమిటీ అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి, ఎంపీపీ భర్త హనుమంతు తదితరులు గురువారము తాడేపల్లి లోని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైసీపీ విజయకేతనానికి ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్





**25 లక్షల విలువ గల 36 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**రేపల్లె సబ్ డివిజన్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ**

**బాపట్ల ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** కేసు వివరాలను వెల్లడించిన రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ద్విచక్ర వాహనాల దొంగ తనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో రేపల్లె సబ్ డివిజన్ పోలీసులు అరెస్ట్ చేసినారు. వారి నుండి 36 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్లో విలేకరులకు కేసు వివరాలను వెల్లడించారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో వోసన్న మందిరం వద్ద ఇంటి పంచలో పెట్టి ఉన్న ద్విచక్ర వాహనం దొంగతనానికి గురైనది. ద్విచక్ర వాహన దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసును సవాలుగా తీసుకున్నారు. రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబుల సారధ్యంలో భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్ఐ లు శివయ్య, అనిల్ కుమార్ లు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినారు. వారు సిసి కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్ట్ చేసినారు. ప్రధాన ముద్దాయి 34 సంవత్సరాల వయస్సు గల పుట్ట శివ శంకర్ గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో నివాసం వుంటూ ఆటో నుడుపుకొని జీవనం సాగిస్తుండేవాడు. చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు అలవాటు పడ్డాడు. రైల్వే స్టేషన్ లు, బస్టాండ్, సినిమా హాల్స్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను అతని వద్ద ఉన్న నకిలీ తాళంతో స్టార్ట్ చేసి, దొంగిలించుకొని తీసుకువెళ్ళేవాడు. కోడి పందేల వద్ద చెరుకుపల్లి మండలం కనగాల గ్రామానికి చెందిన పీట నాగబాబు, భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన దీపాల తేజ వెంకట శివ నాగ విజయ కుమార్ లతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో శివ శంకర్ దొంగిలించిన వాహనాలను వారి వద్ద భద్రపరిచేవాడు. బాపట్ల జిల్లాలో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో 5 మోటార్ సైకిళ్ళు, గుంటూరు జిల్లాలో 4 మోటార్ సైకిళ్ళు, నెల్లూరు జిల్లాలో 5 మోటార్ సైకిళ్ళు, ప్రకాశం జిల్లాలో 6 మోటార్ సైకిళ్ళు, కృష్ణ జిల్లాలో 10 మోటార్ సైకిళ్ళు, కర్నూల్ జిల్లాలో 1 మోటార్ సైకిల్, ఈస్ట్ గోదావరి జిల్లాలో 2 మోటార్ సైకిళు ్ళ, తెలంగాణా రాష్ట్రంలో 3 మోటార్ సైకిళ్ళు, మొత్తం 36 ద్విచక్ర వాహనాలను దొంగిలించారు. వారి వద్ద నుండి 25 లక్షల విలువ గల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరచుకున్నారు. శివ శంకర్ పై గతంలో 15 ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులున్నాయి. అంతరాష్ట్ర దొంగల ముఠాను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని చాకచక్యంగా అరెస్ట్ చేసి ముద్దాయిల వద్ద నుండి 25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

# పేదోళ్ళ సొంతింటి కల కూటమి ప్రభుత్వం తీర్చేది ఎప్పుడు

**బద్వేల్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వీరశేఖర్, మాట్లాడు తూ పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కరించాలని వారన్నారు. అలాగే అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలాలు, ఇల్లు ఇవ్వాలని, భూ అక్రమ దారుల నుండి భూమి స్వాధీనం చేసుకొని బంజర భూమి కేటాయించాలని, ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సచివాలయాల్లో ఇచ్చిన 350 అప్లికేషన్లను ఎంక్వయిరీ చేసి అర్హుల జాబితా తేల్చి , కుటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని నిరూపించుకోవాలన్నారు. అదేవిధంగా తిరుపతి రెడ్డి కాలనీ వాసులకు జీవో నెంబర్ 30 ప్రకారం క్రమబద్ధకరించి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు అన్నారు. నేటి పాలక ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం కాలయాపన చేయకుండా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తున్నదని చేస్తూ ఉంటుందని పేదవాడి కళ నెరవేరేంతవరకు పోరాటం ఆపదని వారు హెచ్చరించారు. అలాగే ఇంటి పట్టాల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు, ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా, నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జరుగుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకుని ప్రజలకు, పట్టాలు పంపిణీ చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పివి రమణ, కేశవ,సలమాల చెన్నయ్య, సునీల్, ప్రసాద్, మండల నాయకులు రవీంద్ర, శ్రీనివాసులు. షాహిదా, విశ్వాసమా ,జ్యోతి, బాలమ్మ, రామసుబ్బయ్య, చంద్ర, అధిక సంఖ్యలో మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.




# పాపం.. గంగరాజు... ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం :** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

## వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ అనుమతిని రద్దు చేయాలి

**ఓపెన్ స్కూల్స్ పేరుతో ఫీజుల దందాను అరికట్టాలి**

**ఓపెన్ స్కూల్ మరియు కాలేజ్ పేరుతో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న కరస్పండెంట్ లక్ష్మీనారాయణ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి వైయస్సార్ విద్యార్థి విభాగం**



**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో ఓపెన్ స్కూల్ మరియు కాలేజ్ పేరుతో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న కరస్పండెంట్ లక్ష్మీనారాయణ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర జాతి సెక్రటరీ కసాపురం వంశీ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ స్థానిక గుంతకల్లు పట్టణంలోని ఎఫ్ సి ఐ గౌడన్ సమీపంలో ఉన్న టువంటి వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ పేరుతో ఓపెన్ స్కూల్ మరియు కాలేజ్ అడ్మిషన్లు నడుపుతున్నరు.ఈ అడ్మిషన్లకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల పైన విద్యార్థుల తల్లిదండ్రుల పైన ఆర్థిక భారాన్ని మోపుతున్నటు వంటి పరిస్థితి గుంతకల్లు పట్టణంలో ఉంది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తా ఉన్నారు.కానీ ఉన్నతాధికారులు మరియు విద్యాశాఖ అధికారులు కళాశాల యాజమాన్యంపై చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. కళాశాల లో ఎటువంటి ఫీజులు పట్టుకను ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తా ఉన్నారు.వెంటనే వీరిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులో నమోదు చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వంశీ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన కూటమి నాయకులు...



**అన్నవరం ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్సి ప్రసాద్** శంఖవరం మండలం జి. కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో రెండు తాటాకిళ్ళు దగ్ధమయ్యాయి ఈ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన గొనగాల పార్వతి , పల్లా లోవతల్లిల కుటుంబాలు సర్వం కోల్పోవటంతో వారి కుటుంబాలను శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి శ్రేణులు గురువారం పరామర్శించారు. అగ్నిప్రమాదం సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని కూటమి నాయకులు వారికి భరోసా ఇచ్చారు.బాధితు కుటుంబాలకు బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బద్ది మణి రామారావు, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు (శివ), టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్,నియోజవర్గ జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సింగిలి దేవి సత్తిరాజు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సీబీఎన్ అధ్యక్షులు మరియు నియోజవర్గ పొలిటికల్ అడ్మినిస్ట్రేటర్ యాళ్ళ జగదీశ్ పెంటకోట మోహన్, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, దాసం శేషారావు, బద్ది వెంకటరమణ,ఈగల దేవుడు, కర్ణం సుబ్రమణ్యం, మేకల కృష్ణ, శంఖవరం పార్టీ కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, కాకినాడ పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సర్నం గోవిందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రుణగ్రహీతలను వేదింపులకు గురిచేస్తే సహించాము


**చట్ట పరంగా వ్యవహరించాలి**



**బాపట్ల, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రైవేట్ బ్యాంక్ సంస్థలు లోన్స్ వసూళ్ల పేరు తో లోన్స్ తీసుకున్న వాళ్ళను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ హెచ్ ఓ హరికృష్ణ లు తెలిపారు. బాపట్ల పట్టణంలోని ప్రైవేట్ బ్యాంక్ ల, మైక్రో ఫైనాన్స్ కంపెనీలు, ఫైనాన్స్ వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ బ్యాంక్ లు, ఫైనాన్స్ సంస్థలు లోన్స్ వసూళ్ల పేరు తో లోన్స్ తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదన్నారు. లోన్ తీసుకున్న వారు సకాలంలో లోన్స్ చెల్లించక పోతే కంపెనీ ద్వారా లీగల్ గా నోటీసుల అందజేసి కోర్టు జారీచేసే ఆదేశాల మేరకు నడుచుకోవాలన్నారు. ప్రైవేట్ బ్యాంక్ లు, ఫైనాన్స్ సంస్థల సిబ్బంది రుణగ్రహీతలను వేదింపులకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిన తిరుపతి.

**కమిషనర్ ఎన్.మౌర్య కు అభినందనలు.**



**ఏప్రిల్ 10,(ప్రజాజ్యోతి),తిరుపతి జిల్లా ప్రతినిధి**రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి నగరపాలక సంస్థ మూడవ స్థానంలో నిలవడంతో రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ అధికారులు కమిషనర్ ఎన్.మౌర్యను అభినందించి జ్ఞాపికను అందించారు. గురువారం పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కమిషనర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు. రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి మూడవ స్థానంలో నిలవడంతో ప్రత్యేక కార్యదర్శి సురేష్, సి.డి.ఎం.ఏ. సంపత్ కుమార్ లు కమిషనర్ ఎన్.మౌర్యను అభినందించి సన్మానించారు.

# నల్లా నీటికు మోటర్లు బిగిస్తే...కనెక్షన్ కట్

**హైదరాబాద్ :** నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. జలమండలి ప్రధాన కార్యాలయంలో ఓ అండ్ ఎమ్ సీజీఎం, జీఎంలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, కాబట్టి.. నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృథా చేయకూడని విజ్ఞప్తి చేశారు. అలాగే నల్లాలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఈ సందర్భంగా వెల్లడించారు.వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలి ప్రత్యే దృష్టి సారించింది. ఇప్పటి వరకు తాగునీరు సరఫరాలో ఎలాంటి కొరత లేనప్పటికి కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్ (తక్కువ ఒత్తిడి)తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరడా ఝులింపించాలని నిర్ణయించింది. జరిమానాలు, మోటర్ సీజ్‌కు సిద్దమైంది. కొందరు నల్లా లకు మోటర్లు బిగిస్తుండటంతో 60 శాతం కనెక్షన్ దారులకు హైప్రెషర్‌తో సమృద్ధిగా నల్లా నీరు సరఫరా, మోటరు లేని 40 శాతం వినియోగదారులల్లో 20 శాతం సాధారణంగా, మరో 20 శాతం లో?పెష్రర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసీసీ)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా.. లో ప్రెషర్ ఫిర్యాదుల తాకిడి ఎగబాగుతుండం తో ఇటీవల జలమండలి వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా ఆరా తీసింది.నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి పెష్రర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హైస్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకు? నీటిసరఫరా అంతంతమాత్రంగా తయారైనట్లు బయటపడింది. నల్లాలకు బిగించే సాధారణ మోటర్లు ఆన్ చేస్తే పనిచేస్తుండగా, ఆటోమెటిక్ మోటర్లు నల్లా సరఫరా ప్రారంభంకాగానే ఆటోమెటిక్‌గా పనిచేయడం ప్రారంభిస్తుండటంతో మిగితా కనెక్షన్లకు పెష్రర్ కూడిన నీటి సరఫరా సమస్యగా తయారైంది.జలమండలి ద్వారా సరఫరా జరిగే నల్లా నీరు లో పెష్రర్‌తో కాకుండా ఎప్పటిక మాదిరిగానే సరఫరా జరిగే విధంగా జలమండలి ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. రెండు రోజుల క్రితం లో ప్రెషల్ ఫిర్యాదులు అధికంగా గల ఓ అండ్ డివిజన్ 6లోని సుమారు 110 లైన్‌మెన్లతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేక జూమ్ మీటింగ్ నిర్వహించారు. లో పెష్రర్ నీటిసరఫరా కారణాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నీటి సరఫరా, ప్రస్తుతం నీటి సరఫరా ఎంజీడీలు, సమయాల్లో ఎలాంటి తేడా లేనప్పటికి



కొన్ని కనెక్షన్‌కు 80 శాతం నీరు, మరికొని కనెక్షన్లకు 20 శాతం నీరు సరఫరా కావడమేమిటని ప్రశ్నించారు. మోటర్లు బిగించే నల్ల కనెక్షన్ల దారులను గుర్తించి, తక్షణమే మోటర్లను సీజ్ చేసి జరిమానా విధించాలని సూచించారు. అదే విధంగా అన్నీ సర్కిల్ సీజీఎం, డివిజన్ జీఎం, డీజీఎం, సెక్షన్ మేనేజర్లతో కూడా జూమ్ మీటింగ్ నిర్వహించి నీరు సరఫరాలో సాధారణ ప్రెషర్ ఉండే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేకంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో కార్యాచరణ ప్రకటించారు.

వేసవిలో 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్దమైంది. నల్లా నీటి సరఫరాలో లో పెష్రర్‌కు చెక్ పెట్టి సాధారణ స్థాయి వత్తిడితో నీటి సరఫరా జరిగే విధంగా 'మోటర్ ఫ్రీ టాప్ వాటర్' పేరుతో ఈ నెల 15 నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ అమలు శ్రీకారం చుట్టాలని నిర్ణయించింది. క్షేత్ర స్థాయిలో నల్లానీటి సరఫరా సమయంలో లైన్‌మెన్ నుంచి ఎండీవరకు పర్యటించి తనిఖీలు నిర్వహించనున్నారు. వేసవి ముగిసే వరకు అకస్మిక తనిఖీలు కొనసాగనున్నాయి.? మొదటిదశలో లైన్‌మెన్లు వాటర్‌వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు.? రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్‌లో నల్లా నీటిసరఫరా.. మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు.క్యాన్ నెంబర్‌ను బ్లాక్ లిస్ట్‌లు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్‌నెంబర్ల జాబితా)తో 'మోటర్ ఫ్రీ టాప్‌వాటర్' లైన్లుగా జీఎంలకు ఆన్‌లైన్ నివేదిక సమరిస్తారు. ?మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్‌గా పరిశీలించి సంతృప్తి వ్యక్తమైతే సీజీఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డెరెక్టర్, డైరెక్టర్‌నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్ కు రోజువారిగా ఆన్‌లైన్ నివేదిక సమర్పిస్తారు.? నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సీజీఎం, డైరెక్టర్, ఎండీలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడంకొనసాగిస్తారు.

**తప్పుడు నివేదిక సమర్పిస్తే..**

మోటర్ ఫ్రీ టాప్ వాటర్ సర్వేలో ఏ స్థాయిలో కూడా సమగ్ర పరిశీలన జరపకుండ తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మోమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది. అదేవిధంగా ప్రధానకార్యాలయంలో ఏర్పాటు చేసే డ్యాష్ బోర్డులో ఆన్‌లైన్ ఆధారంగా ప్రతిరోజు నివేదికలను పర్యవేక్షిస్తారు. ఇప్పటికే వాటర్ వాల్స్‌ను జీయోట్యాంగింగ్ చేసి ఆన్‌లైన్ లాగిన్‌కు అనుసంధానం చేశారు. సెక్షన్‌నంచి ఎండీ వరకు పర్యవేక్షించేందుకు వెసులు బాటు కల్పించారు.నీటి నల్లాలకు మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారికి జరిమానా విధించడానికి, జలమండలి సరఫరా చేస్తున్న నీటిని తాగు నీటికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకమైన మొబైల్ యాప్ ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా నీటి నల్లాలకు మోటార్లను బిగించినా, తాగడానికి కాకుండా ఫ్లోర్లు కడగడం, వాహనాలు శుభ్రం చేయడం, గార్డెనింగ్, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఓవర్ ఫ్లో, నిర్మాణ పనుల కోసం నీటిని వృథా చేస్తే జరిమానా విధించడానికి ఈ యాప్ ని రూపొందించారు. రెండు రోజుల్లో ఈ యాప్ ని జీఎం నుంచి క్షేత్ర స్తాయిలోని లైన్ మెన్ల వరకు అందరికి అందుబాటులోకి తెస్తారు. వీరు ఆ ప్రాంతాల్లో అక్రమ మోటార్లను బిగించి అక్రమంగా నీటిని తోడుతున్న వారిని, నీటి వృథా చేస్తున్న వినియోగదారులను గుర్తించి ఫోటో తో సహా యాప్ లో అప్లోడ్ చేయడం.. సదరు కనెక్షన్ గుర్తించి ట్యాగ్ చేయడం తో వెంటనే ఆ కన్స్యూమర్ కనెక్షన్ నెంబర్ పై జరిమానా మంజూరు చేయడంతో సదరు వినియోగదారుడి కనెక్షన్ అకౌంట్ కు పెనాల్టీ జమ అవుతుంది. అలాగే ఈ మొత్తం వచ్చే నెల బిల్ లో చెల్లించేలాగా రూపొందించారు. అనంతరం రెండో దశలో నీటి సంరక్షణ కోసం చేసేందుకు ఏ పౌరులకు సైతం వాలెంటర్ గా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పిస్తారు.నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. 'అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు విధిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తాం. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు పెడుతాం. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తాం' అని ఆయన అన్నారు. కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ- ఆపరేషన్ డైరెక్టర్ -2 వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ -1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ మా జెండా.. అజెండా

**హైదరాబాద్ :** యంగ్ ఇండియా. ఇది రేవంత్ బ్రాండ్. పోలీస్ స్కూల్. పోలీస్ ఉద్యోగుల పిల్లల కోసం ప్రత్యేక పాఠశాల. దేశంలోనే తొలిసారి. సైనిక్ స్కూల్స్ తరహాలో.. అన్నిరకాల వసతులు, అత్యాధునిక సౌకర్యాలతో పర్‌ఫెక్ట్ స్కూల్. హైదరాబాద్ శివారు మంచిరేవులలో మొదటి పోలీస్ స్కూల్‌ను ప్రారంభించారు సీఎం రేవంత్‌రెడ్డి. త్వరలోనే ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి వస్తాయని చెప్పారు. పోలీస్ స్కూల్ కోసం 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టే.. ఇప్పుడు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేసి పోలీస్ కుటుంబాలకు బహుమతిగా ఇస్తున్నామన్నారు ముఖ్యమంత్రి.యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఓపెనింగ్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కిలో బియ్యం రెండు రూపాయలకే ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది, హైదరాబాద్‌లో ఐటీని అధివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుది, ఆరోగ్యశ్రీని తీసుకొచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. అలాగే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ అంటే అందరికీ నేనే గుర్తొస్తా. ఇదే నా బ్రాండ్. కొందరు తెలంగాణ ఉద్యమాన్ని తమ బ్రాండ్‌గా చెప్పుకొని పైశాచిక ఆనందం పొందుతున్నారు. రాష్ట్రంలో ఏటా లక్షలాది మంది బీటెక్ పూర్తి చేస్తున్నారు. విద్యార్థుల్లో నాణ్యత ఎంతంటే ఎవరి దగ్గరా సమాధానం లేదు.బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు కనీసం అప్లికేషన్లు కూడా నింపలేకపోతున్నారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్స్ తీసుకొస్తున్నాం. త్వరలో ప్రభుత్వ స్కూళ్లలో కూడా ప్రీ స్కూల్ విధానం ప్రారంభిస్తాం. దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా ఏర్పాటు చేస్తాం. క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తాం. ఒలంపిక్స్‌లో చిన్న చిన్న దేశాలు మెడల్స్ సాధిస్తున్నాయి. మనం దేశం ఎందుకు సాధించలేకపోతుందో ఒకసారి ఆలోచించాలి. పోలీస్ స్కూల్ అంటేనే ఓ బ్రాండ్‌గా తయారు కావాలి.' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమిని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని.. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ ప్రభుత్వ బ్రాండ్ అన్నారు. నిరుద్యోగులకు సాంకేతిక శిక్షణ ఇచ్చేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి.. ఆనంద్ మహేంద్రను చైర్మన్‌గా నియమించమన్నారు. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దుతామని తెలిపారు సీఎం. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని.. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా.. పిల్లలతో కలిసి కాసేపు ఉత్సాహంగా ఫుట్‌బాల్ ఆడారు సీఎం రేవంత్ రెడ్డి.


# పోలీసుల అదుపులో షకీల్

**హైదరాబాద్ :** వివిధ కేసుల్లో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కేసులు నమోదు అయినప్పటి నుంచి ఆయన దుబాయ్‌లో ఉంటున్నారు. తల్లి చనిపోవడంతో హైదరాబాద్ వచ్చిన షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది. తల్లి చనిపోవడంతో ఆయన దుబాయ్ నుంచి వచ్చారు. వచ్చిన వెంటనే శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను హైదరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలు పూర్తి చేయాల్సి ఉందని చెప్పడంతో దానికి అనుమతి ఇచ్చినట్టు చెబుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఆయనపై చాలా కేసులు నమోదు అయ్యాయి. వాటిలో అరెస్టు తప్పదని గ్రహించి దుబాయ్ వెళ్లిపోయారు. దుబాయ్‌లో ఉన్న షకీల్‌పై పోలీసులు అరెస్టు వారెంట్, లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. ఎన్ని విధాలుగా ప్రయత్నించిన షకీల్‌ను రప్పించలేకపోయారు. అయితే ఇంతలో అనారోగ్యంతో తల్లి మృతి చెందారు. షకీల్ రాక తప్పలేదు. వచ్చిన వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షకీల్ కుమారుడు కూడా హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిగా ఉన్నాడు. షకీల్ కుమారుడు రాహిల్ ఆమిర్ 2022లో జూబ్లీహిల్ జరిగిన హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిగా ఉన్నారు. అ?పట్లో శిశువు చనిపోయాడు. తర్వాత 2023 డిసెంబర్‌లో కూడా అలాంటి ప్రమాదం జరిగింది. ప్రజాభవన్ ముందు పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఢీ కొట్టి వెళ్లిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తే సంబంధం లేని వ్యక్తులను అందులో ఇరికించేందుకు యత్నించినట్టు కూడా ఆరోపణలు ఉన్నాయి. కొందరు పోలీసులతో కుమ్మక్కై అతన్ని తప్పించారని విచారణలో తేలింది. హిట్ అండ్ రన్ కేసులో



కుమారుడిని తప్పించడంలో షకీల్‌దే కీలక పాత్ర అని పోలీసులు అనుమానించారు. ఈ దిశగానే కేసును విచారించారు. కాల్ డేటాను పరిశీలించిన పోలీసులు ఆయన పాత్రను కన్ఫామ్ చేశారు. కేసు నమోదై విచారణ సాగతున్న టైంలోనే షకీల్ కూడా దుబాయ్ పారియారు. పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకోవడానికి తండ్రీకుమారుడు దుబాయ్‌లో తలదాచుకున్నారు. షకీల్ పూర్తి పేరు మొహమ్మద్ షకీల్ ఆమిర్. బీఆర్ఎస్ తరపున పోటీ చేసి 2014, 2018 రెండుసార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. అప్పటి కాంగ్రెస్ అబ్యర్థి సుదర్శన్ రెడ్డిపై విజయం సాధించారు. తర్వాత 2024 ఎన్నికల్లో మాత్రం అదే సుదర్శన రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన శభాష్ పురం హనుమంత



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని శభాష్ పురం గ్రామానికి చెందిన వాలంటరీ విభాగం జిల్లా అధ్యక్షులు శభాష్ పురం హనుమంతు వైసిపి నేత,ఏపీ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిగారిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లి లోని వైసిపి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు మాట్లాడారు. స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా పాల్గొన్నారు.

## 14 వార్డులో ఇంటింటికి టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన వార్డు ఇన్చార్జి పద్మావతి



**గుంతకల్లు ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమునూరు జయరాం మరియు ఆయన సోదరుడు టిడిపి గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాలు మేరకు గురువారం గుంతకల్లు పట్టణంలోని 14 వార్డులో వార్డు ఇన్చార్జి ఎన్. పద్మావతి, వార్డు ప్రధాన కార్యదర్శి జి ఆర్ చిన్న ఎల్లప్ప తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు వార్డులో ఇంటింటికి తిరిగి పంపిణి చేస్తూ వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటం వలన కలుగు ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.కుమార్,తాటాకుల కృష్ణ, వాల్మీకి లక్ష్మీనారాయణ,సి. రమేష్, జి.ఆర్.ఉదయ్, జి ఆర్.చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్‌లో కూల్ వెదర్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. నేడు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి మెదక్, వరంగల్, మహబూబాబాద్, హైదరాబాద్, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, హనుమకొండ, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు.కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నారు. తెలంగాణలో ఉపరితల ఆవర్తనం, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజలు రాబోయే రెండు రోజులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు సురక్షితమైన ప్రాంతాల్లో ఉండటం మంచిదని సూచించారు. పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఉండకూడని చెప్పారు.కాగా, ఈ ఏడాది విచిత్ర వాతావరణం నెలకొని ఉంది. గత వారం క్రితం హైదరాబాద్ సహా, రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో జల్లులు పడ్డాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కొద్దిగా తగ్గాయి. ఈ ఏడాది జనవరి చివరి వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపించగా.. ఇటీవల కురిసిన వర్షాలతో వాతావరణం చల్లబడింది. వర్షాల వల్ల ప్రజలు ఎండ వేడిమి నుండి కొంత ఉపశమనం పొందారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది, పిందెలు రాలిపోయాయి. వరి ధాన్యం కల్లాల్లో నీరు చేరడంతో రైతులు సైతం ఇబ్బంది పడ్డారు.హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్‌తు అంతరాయం ఏర్పడింది. మళ్లీ ఇప్పుడు వర్షాలంటే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతుందని భయపడుతున్నారు.

## పవన్‌పై కవిత కామెంట్స్... మండిపడుతున్న జనసైనికులు

**హైదరాబాద్ :** "అన్ ఫార్చునేట్లే హి బికేమ్ ఎ డిప్యూటీ సీఎం.." "హి ఈజ్ నాట్ ఎ సీరియస్ పొలిటీషియన్ " ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలివి. పవన్ కల్యాణ్ ని కించపరిచేలా ఆయన స్థాయిని తగ్గించేలా కవిత మాట్లాడారు. దీంతో జనసైనికులకు కోపం వచ్చింది. కవితను ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ గురించి వీడియోలు వైరల్ చేస్తున్నారు. కవిత అరెస్ట్ అయినప్పటి వీడియోలు బయటకు తీసి.. సీరియస్ పొలిటీషియన్ అంటే ఇలా స్కామ్ లు చేసి అరెస్ట్ కావాలేమో అంటూ కౌంటర్లిస్తున్నారు. కేసీఆర్ కూతురిగా వారసత్వ రాజకీయాలతో నెట్టుకొస్తున్న కవి, ఇప్పుడు కూడా ఎమ్మెల్సీ అయ్యారని, పార్టీ పేరు చెప్పి ఆమె రాజకీయాలు చేస్తున్నారని విమర్శిస్తున్నారు జనసైనికులు. బీఆర్ఎస్ ఎప్పుడూ వైసీపీకి మద్దతిస్తుందనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆ పార్టీ నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ని విమర్శిస్తుంటారు. తాజాగా కవిత కూడా సందర్భం లేకుండా పవన్ ని విమర్శించడానికి కారణం ఇదేనంటున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై తమకున్న అక్కసునంతా ఆమె ఇలా బయటకు చూపెడుతున్నారని చెబుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా బీఆర్ఎస్ సీరియస్ గా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఏడాదిలోగా ఎన్నికలొస్తాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోకాలం నిలబడదని అనేవారు. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా ఇటీవల కవిత విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కవిత వ్యాఖ్యల్ని అక్కడ కాంగ్రెస్ నేతలు కూడా తీవ్రంగా ఖండించారు. అదే సమయంలో ఇటు ఏపీ రాజకీయాలపై కూడా ఆమె చేసిన వ్యాఖ్యలు, పవన్ ని కించపరిచేలా మాట్లాడటాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు జనసైనికులు.అనవసరంగా పవన్ కల్యాణ్ పై కామెంట్స్ చేసి, జనసైనికుల్ని రెచ్చగొట్టిన కవిత.. ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రోలింగ్ మెటీరియల్ గా మారారు. కవిత లిక్కర్ స్కామ్ వీడియోలను వెలికితీసి మరీ కౌంటర్లిస్తున్నారు.

## బిజినెస్

# ఆర్బీఐ కీలక నిర్ణయం

సాధారణంగా బ్యాంకుల నుంచి గానీ ఇతర సంస్థల నుంచి రుణాలు తీసుకోవాలంటే ఎంతో ప్రాసెస్ ఉంటుంది. చివరకు అది వస్తుందా? రాదా అనేది గ్యారంటీ ఉండదు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటేనే రుణం అందే అవకాశం ఉంటుంది. కానీ బంగారంపై ఎలాంటి ప్రాసెస్ లేకుండా సులభంగా నిమిషాల్లోనే రుణాలు తీసుకోవచ్చు. ప్రస్తుతం బంగారం రుణాల పనితీరుపై గత ఏడాది సెప్టెంబర్ 30న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. బంగారంపై రుణాలు, మూలం, బంగారం మూల్యాంకన ప్రక్రియ, డబ్బు వినియోగాన్ని పర్యవేక్షించడం, వేలం పాటల పారదర్శకత, రుణం నుంచి విలువ నిష్పత్తిలో లోపాలను ఆ సమయంలో తన నివేదికలో హైలైట్ చేసింది ఆర్బీఐ. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు అందించే బంగారం రుణాలపై ప్రస్తుతం తిరిగి చెల్లింపులు బుల్లెట్ మాదిరిగా అవలంబిస్తున్నాయని పేర్కొంది. అంటే లోన్ తీసుకున్న కస్టమర్ ప్రతినెలా దాని వడ్డీని మాత్రమే చెల్లిస్తారు. అయితే పూర్తి రుణం మొత్తాన్ని చెల్లించిన తర్వాతే వారి నగలు వారికి తిరిగి ఇస్తారు. అయితే వినియోగదారుడు కోరుకుంటే అతను మధ్యో పాక్షిక చెల్లింపులు కూడా చేసుకోవచ్చు. ప్రస్తుత బంగారు రుణాల నమూనా బ్యాంకులతోపాటు సామాన్య ప్రజలకు కూడా ప్రమాదకరమని రిజర్వ్ బ్యాంక్ భావిస్తోంది. డిఫాల్ట్ కారణంగా సాధారణ కస్టమర్లు తమ నగలను బ్యాంక్ నుంచి రీడిమ్ చేసుకోలేకపోతున్నారని తెలిపింది.బ్యాంకు కూడా వారి రుణం చెల్లించడంలో డిఫాల్డ్ అయ్యే ప్రమాదం ఉందని




తెలిపింది. ఇదిలా ఉండగా, బంగారం రుణాలపై హెూం లోన్స్ వంటి ఈఎంఐ విధానాన్ని ఏర్పాటు చేయడం మంచిది. ఇది సామాన్యులకు బంగారంపై తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో సులభతరం అవుతుంది. ఇలాంటి సమయంలో డిఫాల్ట్ వంటి పరిస్థితి ఉండదని ఆర్బీఐ భావిస్తోంది. ప్రస్తుతం బంగారం రుణాలు బంగారం ధరలు హెచ్చుతగ్గులపై ఆధారపడి ఉంటుంది. బంగారం ధరలు తగ్గితో లోన్ మొత్తం తగ్గే అవకాశాలు ఉంటాయి. బంగారం ధరలు పెరిగినట్లయితే వినియోగదారులు తమ ఆభరణాలకు తక్కువ విలువను పొందుతారు. ఎందుకంటే వారు పొందే లోన్ మొత్తం పాత బంగారం ధరలపై ఆధారపడి ఉంటుంది.

### ముదిరిన వాణిజ్య యుద్ధం



అగ్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 104 శాతం టారిఫ్‌లు అమలు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇవి ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీనికి చైనా కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్లు చైనా తెలిపింది. కొత్త సుంకాలను ఏప్రిల్ 10 నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇంతక్రితం ఏప్రిల్ 2 నుంచి చైనా దిగుమతులపై 54 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతం సుంకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనిపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 34 శాతం సుంకాలను వెనక్కి తీసుకోకపోతే అదనంగా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తానని సోమవారం హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికను లెక్కచేయకపోవడంతో సుంకాలను 104 శాతం పెంచింది. ఎత్తుకు పై ఎత్తులతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు వాణిజ్య యుద్ధానికి దిగడంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపడుతోన్నాయి. ఈ పరిణామాలు వర్ధమాన దేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా కేవలం 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. దీన్ని తాజాగా పది రెట్లకు పెంచినట్లయ్యింది. చైనా బాటలోనే కెనడా కూడా తాజాగా కొరఢా ఝులిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, వాటి పరికరాలపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎస్ నుంచి ఆ దేశం ప్రతీ ఏడాది 67వేల యూనిట్ల వాహనాలను దిగుమతి చేసుకుంటుంది.

### వడ్డీ రేట్లు తగ్గింపు.. జిడిపిపై టారిఫ్ దెబ్బ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండో సారి వడ్డీ రేట్లను తగ్గించింది. రెపో రేటులో 0.25 శాతం కోత పెట్టాలని నిర్ణయించామని ఆర్‌బిఐ గవర్నర్ సంజరు మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గనుంది. ఇంతక్రితం ఫిబ్రవరిలో వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. స్థిర విధానం నుంచి సర్దు బాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్‌బిఐ తాజా నిర్ణయంలో గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలపై వడ్డీ రేట్లు తగ్గనున్నాయి. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చి తులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయని సంజరు మల్హోత్రా పేర్కొన్నారు. భారత జిడిపిపై సుంకాల ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాణిజ్య యుద్ధ భయాలు, ముఖ్యంగా అమెరికా నుంచి సుంకాల పెంపు కారణంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించవచ్చన్నారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5 శాతానికి తగ్గొచ్చన్నారు. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ మారక నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయని.. ఇవి రాబోయే 11 నెలల దిగుమతులకు సరిపోతాయన్నారు.

# క్రెడిట్ కార్డ్ నుండి నగదు ఉపసంహరించుకోవడం వల్ల నష్టాలు

నేటి ప్రపంచంలో క్రెడిట్ కార్డులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీకు నగదు కొరత ఉన్నప్పుడు అవి మీ ఖర్చులను సులభంగా నిర్వహించడంలో మీకు సహాయం దతాయి. క్రెడిట్ కార్డుల ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి తిరిగి చెల్లించడానికి గ్రేస్ పీరియడ్. ఈ సమయంలో మీరు మీ బ్యాలెన్స్ చెల్లిస్తే, మీకు ఎటువంటి వడ్డీ ఛార్జీలు ఉండవు. అదనంగా అనేక క్రెడిట్ కార్డులు వివిధ ఆఫర్లు, డిస్కౌంట్లతో వస్తాయి. ఇది మాత్రమే కాదు, క్రెడిట్ కార్డులు క్యాష్ అడ్వాన్స్ అనే ఫీచర్ ద్వారా నగదు ఉపసంహరణలను కూడా అనుమతిస్తాయి. ఇది సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, ఇది చాలా ఖరీదైనది కూడా కావచ్చు. మీరు మీ క్రెడిట్ కార్డుతో నగదు లావాదేవీ చేస్తే, మీరు గణనీయమైన ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. లావాదేవీ పూర్తయిన తర్వాత, దాని గురించి చింతించడం వల్ల మీకు ఎటువంటి ఉపశమనం లభించదు. ముందుగానే జాగ్రత్త పడటం ముఖ్యం. అన్ని క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు నగదు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. కానీ మీరు యాక్సెస్ చేయగల మొత్తం మీ కార్డు పరిమితిపై ఆధారపడి ఉంటుంది. చాలా బ్యాంకులు మీ మొత్తం క్రెడిట్ పరిమితిలో 20 నుండి 40 శాతం వరకు నగదు ఉపసంహరణలను అనుమతిస్తాయి. ఉదాహరణకు మీ క్రెడిట్ పరిమితి రూ. 5 లక్షలు అయితే, మీరు రూ. 1 లక్ష నుండి రూ. 2 లక్షల మధ్య నగదు ఉపసంహరించుకోవచ్చు.




# ఆ ఒక్కటి మార్చుకుంటే ఆర్సీబీకి అడ్డుండదు!

ఐపీఎల్ 2025లో ఆర్సీబీ మంచి ప్రదర్శన కనబరుస్తోంది. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. 4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు సాధించింది. ఇక తమ ఐదో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడేందుకు సిద్ధమవుతోంది. ఈ సీజన్‌లో ఓటమి ఇప్పటి వరకు ఓటమి ఎరుగని జట్టుగా ఉన్న డీసీకి ఆర్సీబీ తొలి ఓటమిని రుచి చూపిస్తుందా? లేదా? అన్నది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేపుతోంది. అలాగే ఆర్సీబీ ఇప్పటి వరకు గెలిచిన మూడు మ్యాచ్‌లు కూడా బెంగళూరు బయట గెలిచింది. కేకేఆర్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, సీఎస్‌కేను చెన్నైలోని చెపాక్‌లో, ముంబై ఇండియన్స్‌ను వాంఖడేలో ఓడించింది. ప్రత్యర్థి జట్టు వాళ్ల సొంత మైదానంలో ఓడించడం చిన్న విషయం కాదు. కానీ, ఆర్సీబీ మూడు పెద్ద టీమ్స్‌ను, గత 17 సీజన్స్‌లో ఏకంగా 13 కప్పులు గెలిచిన ఈ మూడు టీమ్స్‌ను వారి హెూం గ్రౌండ్‌లో మట్టి కరిపించింది. కానీ, గుజరాత్ టైటాన్స్‌తో తమ సొంత స్టేడియం.. చిన్నస్వామిలో ఆర్సీబీ ఓటమి పాలైంది. మరి ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లు.. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిన్న స్వామి స్టేడియంలో ఓడించి.. డీసీకి తొలి ఓటమి, సొంత గడ్డపై గెలుపును ఆర్సీబీ సాధిస్తుందో లేదో చూడాలని క్రికెట్ అభిమానులంతా చాలా ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. మరి చాలా కాలంగా ఆర్సీబీకి వాళ్ల హెూం గ్రౌండ్‌లో అంత మంచి రికార్డ్ లేదు. ఈ సారైనా దాన్ని మార్చుకుంటుందో లేదో చూడాలి. ఓ వేళ ఢిల్లీపై ఆర్సీబీ గెలవాలంటే మాత్రం.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ మరింత స్ట్రాంగ్ అవ్వాలి. గతంలో ఏ సీజన్‌లో లేని విధంగా




ఆర్సీబీ బౌలింగ్ ఎటాక్ స్ట్రెంతెన్ అయినప్పటికీ.. చిన్నస్వామి స్టేడియంలో వాళ్ల బౌలింగ్ అంత ఇంప్యాక్ట్‌ఫుల్‌గా లేదు. ఈ సీజన్‌లో అక్కడ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడినప్పటికీ.. హెూం గ్రౌండ్‌లో ప్రత్యర్థి టీమ్స్‌కు అవకాశం ఇవ్వకపోవడమే మంచిది. ముందుగా ఇంట గెలిచి రచ్చ గెలవమంటారు.. కానీ, ఆర్సీబీ రచ్చ గెలుస్తుంది, కానీ, ఇంట ఓడిపోతుంది. ఆ పరంపరను బ్రేక్ చేయాలంటే.. క్రమశిక్షణతో బౌలింగ్ చేయాలి. ఎందుకంటే.. చిన్నస్వామి స్టేడియం పేరుకు తగ్గట్లే.. చిన్నగా ఉంటుంది. బౌండరీలు చాలా ఈజీగా కొట్టొచ్చు.. ఇలాంటి స్టేడియంలో బౌలర్లు ఎఫెక్టివ్‌గా లేకుంటే.. ప్రత్యర్థి బ్యాటర్లు ఈజీగా కొట్టేస్తారు. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అదే జరిగింది. సో.. డీసీని ఓడించాలన్నా.. సొంత గడ్డపై గెలవాలన్నా.. ఆర్సీబీ బౌలర్ల చేతుల్లోనే ఉంది.

# రెండోరౌండ్‌కు సింధు, ప్రణయ్

ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. బుధవారం జరిగిన పోటీల్లో లక్ష్యసేన్‌తో పాటు కిదాంబి శ్రీకాంత్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలవ్వగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో సింధు 18-21, 21-14, 21-19తో జె.డబ్ల్యు.గో(కజకిస్తాన్)పై చెమటోడ్చి నెగ్గింది. మరో పోటీలో మాల్విక బన్సోద్ 18-21, 19-21తో వై.జె.సిమ్(కొరియా) చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 17-21తో తొలిగేమ్‌ను చేజార్చుకున్నా.. ఆ తర్వాత రెండు గేమ్‌లను 23-21, 23-21తో చైనాకు చెందిన లూను చిత్తుచేసి రెండోరౌండ్‌కు చేరాడు. ఇతర పోటీల్లో కిదాంబి శ్రీకాంత్ 14-21, 13-21తో గింటింగ్(ఇండోనేషియా), ప్రియాన్షు రాజ్‌వత్ 9-21, 13-21తో జడ్.జె.లీ(మలేషియా) చేతిలో వరుససెట్లలో ఓడాడు. మరో పోటీలో లక్ష్యసేన్ 19-21, 15-21తో చైనా షట్లర్ షీ చేతిలో ఓడి ఇంటిదారి పట్టాడు. ఇక పురుషుల డబుల్స్‌లో కెపి గరగ-ప్రీత్ జంట 14-21, 17-21తో చైనా షట్లర్ల చేతిలో, రథినసబపతి-అంసకరువన్ జంట 15-21, 14-21తో మలేషియా జంట చేతిలో పరాజయాన్ని చవిచూశారు.



## స్పోర్ట్స్

### అదే మా కొంప ముంచింది!

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైంది. గుజరాత్ 217 పరుగుల భారీ స్కోరు నమోదు చేయగా, లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 159 పరుగులకే ఆలౌట్ అయ్యింది. హెట్మయర్, సంజు శాంసన్ ఆకట్టుకున్నప్పటికీ మిగతా



బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ సంజు ఓటమికి 15-20 అదనపు పరుగులే కారణమని, గేమ్ టర్నింగ్ పాయింట్ తన వికెట్ అని వెల్లడించాడు. ఐపీఎల్ 2025లో మరో ఆసక్తికర పోరు ముగిసింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఘోర పరాజయం పాలైంది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ టాపార్డర్ చెలరేగిపోవడంతో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో ముఖ్యంగా సాయి సుదర్శన్ అదరగొట్టాడు. అతను 53 బంతుల్లో ఎనిమిది ఫోర్లు, మూడు సిక్సర్లతో 82 పరుగులు చేసి గుజరాత్‌ను భారీ స్కోర్‌కి చేర్చాడు. జోస్ బట్లర్ (36), షారుక్ ఖాన్ (36), రాహుల్ తెవాటియా (24), రషీద్ ఖాన్ (12) లు కూడా ఆకట్టుకున్నారు. రాజస్థాన్ బౌలర్లలో తీక్షణ, తుషార్ చెరో రెండు వికెట్లు తీసినప్పటికీ ఎక్కువ పరుగులు సమర్పించుకున్నారు. జోఫ్రా ఆర్చర్ 1/30తో బాగానే ఆడాడు. అనంతరం లక్ష్య ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. హెట్మయర్ 32 బంతుల్లో 52 పరుగులు చేయగా, కెప్టెన్ సంజు శాంసన్ 28 బంతుల్లో 41 పరుగులు చేశాడు. అయితే మిగతా ఆటగాళ్లంతా విఫలమవ్వడంతో రాజస్థాన్ చేతులెత్తేసింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3/24తో ధాటిగా బౌలింగ్ చేస్తే, రషీద్ ఖాన్ 2/37, సాయికిశోర్ 2/20తో మిగతా బ్యాటర్లను తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు పంపారు. ఈ ఓటమిపై రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ స్పందిస్తూ, "మేం బౌలింగ్‌లో 15-20 పరుగులు ఎక్కువగా ఇచ్చేశాం. అదే మా ఓటమికి కారణం అయింది. మ్యాచ్‌ను మేము గెలిచేలా పోరాడుతున్నప్పుడే వికెట్లు కోల్పోయాం. నేను, హెట్మయర్ కలిసి బ్యాటింగ్ చేస్తున్నపుడు గేమ్ పూర్తిగా మా నియంత్రణలో ఉంది. కానీ నేను అవుట్ అయిన తర్వాతే మ్యాచు మలుపు తిరిగింది. పిచ్ కొంతమేరకు బౌలర్లకు అనుకూలంగా ఉంది. జోఫ్రా ఆర్చర్ వేసిన బంతులను చూస్తే అర్థమవుతుంది. గిల్ వికెట్ తీసిన విధానం నుంచి కూడా అదే స్పష్టమవుతుంది. అయితే చివరి ఓవర్లలో మేం అంచనాలకు తగిన బౌలింగ్ చేయలేకపోయాం. దీన్ని మనం విశ్లేషించి, తప్పుల్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది," అని అన్నారు. ఇకపై మ్యాచ్‌లలో ముందుగా బ్యాటింగ్ చేయాలా, లేక ఛేదన చేయాలా అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు సంజు. "ఈ పిచ్ మంచి బ్యాటింగ్ ట్రాక్. ఇలా ఉన్నప్పటికీ మేము ఛేదనలో విజయాన్ని సాధించగల జట్టుగా మలుచుకోవాలని చూస్తున్నాం. ఇది ఓ ప్రాముఖ్యమైన ప్లాన్. ప్రస్తుత పరిస్థితులను గౌరవిస్తూ మేం పునరాలోచించాల్సిన సమయం వచ్చింది," అంటూ రాజస్థాన్ కెప్టెన్ తన మాటలను ముగించాడు.




## 'ప్రేమకు జై' రిలీజ్ డేట్ ఫిక్స్

వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కే సినిమాలపై ప్రేక్షకులకు ఎప్పుడూ క్యూరియాసిటీ ఉంటుంది. అలా ఓ గ్రామీణ నేపథ్యంలో యాదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన మూవీ 'ప్రేమకు జై'. అనిల్ బురగాని, జ్వలిత జంటగా, శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో అనసూర్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల (ఏప్రిల్) 11న థియేటర్‌లలో విడుదల అవుతోంది. ఈ వైవిధ్యమైన ప్రేమ కథ చిత్రం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు తెరపై చూడని ఓ లవ్‌స్టోరీని చూపించబోతున్నట్టు చిత్రయూనిట్ ప్రకటించింది. ప్రచార చిత్రాలు ఇప్పటికే వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా 'ప్రేమకు జై' దర్శకుడు మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ... "పల్లెటూరి నేపథ్యంలో వాస్తవంగా జరిగిన ఓ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కించాం. మా హీరో హీరోయిన్లు అనిల్ బురగాని, జ్వలిత బాగా చేశారు. మా టీం అందరి కృషి వల్ల ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత రాజీ పడలేదు. ఎంతో సహకరించారు. శుక్రవారం థియేటర్‌లలో విడుదలయ్యే ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.

## రామ్‌చరణ్ నాకు చాలా క్లోజ్.. సత్య కాళ్లు మొక్కిన గ్లోబల్ స్టార్




బుల్లితెర యాంకర్ ప్రదీప్ మాచిరాజు ఆచితూచి సినిమాలు చేస్తున్నాడు. ఈసారి అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మూవీ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఏప్రిల్ 11న ఈ చిత్రం విడుదల కానుంది. దీంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ స్పీడు పెంచింది. తాజాగా ఈ మూవీకి సపోర్ట్ చేసేందుకు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ముందుకు వచ్చాడు.


### గ్లోబల్ స్టార్‌కు ఫస్ట్ టికెట్

ఇందుకు సంబంధించిన ఓ సరదా వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది. అందులో ప్రదీప్.. ఫస్ట్ డే మార్నింగ్ షో.. ఫస్ట్ టిక్కెట్టు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కు ఇవ్వాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. అది విన్న సత్య.. రామ్‌చరణ్ తనకు చాలా క్లోజ్.. నేను ఏది చెప్తే అంత అంటూ బిల్డప్ కొట్టాడు.

## షాపింగ్ మాల్ ఓపెనింగ్స్‌కి కూడా కమిట్‌మెంట్స్ అడుగుతారు

సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలలో కాస్టింగ్ కౌచ్ సమస్య ఒకటి. ఇటీవలి కాలంలో దీని గురించి ఎక్కువగా మనం వింటున్నాం. పలువురు నటీమణులు పలు సందర్భాలలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ వార్తలలో నిలుస్తుంటారు. ఒకప్పుడు లైంగిక వేధింపుల గురించి ఎవ్వరు అంతగా మాట్లాడలేదు కాని ఈ మధ్య మాత్రం ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి తాము ఎదుర్కున్న సమస్యలను బయట పెడుతున్నారు.. తాజాగా ఓ హీరోయిన్ ఇండస్ట్రీలో చాలా మంది కమిట్మెంట్స్ అడుగుతారని.. సినిమా ఛాన్స్‌ల కోసమే కాదు షాపింగ్ మాల్ ఓపినింగ్స్ కు కూడా కమిట్మెంట్ అడుగుతారని చెప్పి పెద్ద బాంబ్ పేల్చింది. సునీల్ హీరోగా నటించిన భీమవరం బుల్లోడు సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఎస్తేర్ నోరోన్హా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ అమ్మడు 2013లో పూరి జగన్నాథ్ తమ్ముడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన '1000 అబద్దాలు చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీతో ఈ అమ్మడుకు అంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత 'భీమవరం బుల్లోడు'సినిమాలో నటించి.. ఓ మాస్తరు విజయాన్ని అందుకుంది. అయితే ఎస్తర్ నోరోన్హ కు అనుకున్న స్థాయిలో అవకాశాలు అయితే రాలేదు. జయ జానకి నాయక, జులియెట్ లవర్ ఆఫ్ ఇడియట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఏ చిత్రం కూడా మంచి విజయం సాధించలేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులకు బాగా నచ్చేసింది ఈ అమ్మడు. సింగర్ నోయల్ ప్రేమించి పెళ్లి చేసుకొని ఆ తర్వాత అతని నుండి విడిపోయి మీడియా ముందుకు వచ్చి చాలా హంగమా చేసింది. పెళ్లైన కేవలం 16 రోజులకే వారికి మనస్పర్థలు వచ్చాయి. దీంతో ఆరు నెలలకే తమ వివాహ బంధాన్ని తెంచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఎస్తేర్ నోరోన్హా మాట్లాడుతూ ..హీరోయిన్ గా ఎదగాలంటే చెడ్డ దారిలో వెళ్లి త్వరగా స్టార్ అవ్వొచ్చు.. కానీ అది నాకు ఇష్టం లేదు. మిగతా హీరోయిన్స్ మాదిరిగా నేను కమిట్‌మెంట్స్‌కి ఒప్పుకొని ఉంటే పెద్ద హీరోయిన్ అయ్యే దానిని. షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవానికి కూడా కమిట్మెంట్స్ అడుగుతారు అందుకే నేను వాటికి కూడా దూరంగా ఉంటాను అని ఎస్తేర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.





## రవితేజ 'మాస్ జాతర' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్

మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర' 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తు మేర లవర్ అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com